




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక








సంపుటి: 5 సంచిక: 221, పేజీలు - 08

శనివారం, జనవరి 24, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD


## సింగరేణిలో కేంద్ర దర్యాప్తు సెగ

### - బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు కిషన్ రెడ్డి చెక్!

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**
తెలంగాణ ఆర్థిక వెన్నెముక సింగరేణి కాలరీస్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రంగా మారింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా జి. కిషన్ రెడ్డి తన అధికారాలను ప్రయోగిస్తూ సింగరేణిలో జరుగుతున్న లావాదేవీలపై విచారణకు ఆదేశించడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సఅష్టిస్తోంది. ప్రధానంగా ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ టెండర్ల రద్దు, గతంలోని తాడిచర్ల మైనింగ్ కేటాయింపుల్లో జరిగినట్లు చెబుతున్న అక్రమాలపై కేంద్రం ప్రత్యేక దఅష్టి సారించింది. ఈ క్రమంలో కోల్ డిప్యూటీ డైరెక్టర్ చేత్న శుక్లా, కోల్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వర్ నేతఅత్వంలోని ఉన్నతాధికారుల బఅందం రంగంలోకి దిగారు.

**- తాడిచర్లతో బీఆర్ఎస్ టార్గెట్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి తీవ్రమైన ఆరోపణలు సంధిస్తున్నారు.

గత పదేళ్ల కాలంలో సింగరేణిని కేవలం ఒక రాజకీయ ప్రయోగశాల గా మార్చేశారని, విలువైన తాడిచర్ల బ్లాక్‌ను నిబంధనలకు విరుద్ధంగా సొంత ప్రయోజనాల కోసం ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారని ఆయన విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంలో కేసీఆర్ కుటుంబం లక్ష్యంగా కేంద్రం జరుపుతున్న విచారణ ఇప్పుడు గులాబీ శ్రేణులను ఇరకాటంలోకి నెట్టింది. సంస్థ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా అప్పటి పాలన సాగిందని కేంద్రం భావిస్తోంది.

**- నైని కోల్ టెండర్లతో కాంగ్రెస్ టార్గెట్**

మరోవైపు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపిస్తుండటం రేవంత్ రెడ్డి సర్కారుకు మింగుడుపడటం లేదు. ముఖ్యంగా సైట్ విజిట్ సర్టిఫికేట్ వంటి వింత నిబంధనలను తెరపైకి తెచ్చి, ముందస్తుగా నిర్ణయించుకున్న వారికే కాంట్రాక్టులు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలోని ఇతర బొగ్గు కంపెనీలు అనుసరిస్తున్న పారదర్శక విధానాలకు భిన్నంగా సింగరేణిలో ఈ వింత షరతులు ఎందుకని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఇది పరోక్షంగా కొత్త ప్రభుత్వంలోని పెద్దలను లక్ష్యంగా చేసుకున్నట్లు కనిపిస్తోంది.

**- ఒక్క దెబ్బకు రెండు పిట్టలు కొడుతున్న కిషన్ రెడ్డి**

సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉంది. సంస్థ ఆర్థిక పతనాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని కిషన్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. సంస్థను భ్రష్టు పట్టిస్తున్న అక్రమాలను వెలికితీయడం ద్వారా పారదర్శకత తీసుకువస్తామని, అవసరమైతే ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐ విచారణకు కూడా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీగా ఉంటే సీబీఐ విచారణకు అనుమతించాలని ఆయన కోరడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ పరిణామాల ద్వారా కిషన్ రెడ్డి ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా అటు బీఆర్ఎస్ పాత అక్రమాలను, ఇటు కాంగ్రెస్ ప్రస్తుత టెండర్ల వ్యవహారాలను ఎండగట్టే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఈ విచారణ ప్రక్రియ వేగవంతమైతే, సింగరేణి అక్రమాలపై బీజేపీ చేస్తున్న పోరాటం ఆ పార్టీకి రాజకీయంగా పెద్ద అడ్వాంటేజ్ గా మారే అవకాశం ఉంది.

## డీఎంకే సర్కార్‌కు కౌంట్ డౌన్

### - తమిళనాడులో మోడీ ఫైర్



చెన్నై (ప్రశ్న న్యూస్) డీఎంకే ప్రభుత్వం అవినీతి కబంధ హస్తాల నుంచి తమిళనాడును విముక్తం చేస్తామని ప్రధాని మోడీ ప్రకటించారు. రాష్ట్రంలోని మధురాంతకంలో ఇవాళ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంకే సర్కార్ పై మోడీ నిప్పులు చెరిగారు. స్టాలిన్ ప్రభుత్వం అవినీతి, మాఫియా, నేరాల్లో కూరుకుపోయిందని మోడీ తీవ్ర ఆరోపణలు చేశారు. వీటి నుంచి విముక్తి కల్పించాలంటే ఈసారి ఎన్డీయేకు మద్దతుగా నిలవాలని ఓటర్లను కోరారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని, వీళ్లను సాగనంపే క్రమంలో ప్రజలకు తాము సాయం

2లో..

## బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోండి

### - కేటీఆర్ వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ ఫైర్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన వ్యక్తిగత హననం జరుగుతోందని కేటీఆర్ అనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పరిధిలోనే విచారణ సాగుతోందని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే అధికారంలోకి రాగానే చర్యలు ఉండేవని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్ ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఇద్దరి మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు

2లో..

## కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలంటే బ్యాంకర్లు సహకరించాలి



### - ఎస్ఎల్‌బీసీ సమావేశంలో చంద్రబాబు విజ్ఞప్తి

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఎస్ఎల్‌బీసీ సమావేశంలో కీలక అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు గాడితప్పడం వల్ల ప్రభుత్వ క్రెడిబిలిటీ దెబ్బతిన్నదని, దానిని తిరిగి పునరుద్ధరించడమే తమ తొలి ప్రాధాన్యత అని బ్యాంకర్లకు స్పష్టం చేశారు. విశ్వసనీయత ఉంటేనే తక్కువ వడ్డీకి రుణాలు లభిస్తాయని, అందుకే బ్రాండింగ్‌కు తాము ప్రాముఖ్యత ఇస్తున్నామని బ్యాంకర్లకు వివరించారు. రాష్ట్రానికి ఉన్న సుమారు రూ. 2 లక్షల కోట్ల రుణాలను రీ-షెడ్యూల్ చేసే ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రూ. 49 వేల కోట్లను రీ-షెడ్యూల్ చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి రూ. 1,108 కోట్ల వడ్డీ భారం తగ్గిందని వెల్లడించారు.

**ఎంఎస్ఎంఈలకు పెద్దపీట**

రాష్ట్ర పారిశ్రామికాభివఅద్ధిలో ఎంఎస్ఎంఈ రంగం వెన్నుముక అని పేర్కొన్న ముఖ్యమంత్రి, నిరుద్యోగ యువతను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఒక అద్భుతమైన వేదిక అని కొనియాడారు. అమరావతిలోని ప్రధాన కేంద్రంతో పాటు రాజమండ్రి, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం , విజయవాడలలో ఏర్పాటు చేస్తున్న స్పోక్ హబ్‌లకు యూనియన్ బ్యాంక్, ఎస్బీఐ, కెనరా బ్యాంక్ వంటి ప్రముఖ బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని బ్యాంకర్ల ప్రతినిధులు ఈ సమావేశంలో వెల్లడించారు. బలహీన వర్గాలకు చెందిన చిన్న

2లో..

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసు...

### ఎంపీ మిథున్ రెడ్డి విచారణ పూర్తి

- హైదరాబాద్‌లో 7 గంటల పాటు ప్రశ్నించిన ఈడీ అధికారులు
- మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేసిన దర్యాప్తు సంస్థ
- కోర్టు ఆదేశాల వల్ల వివరాలు వెల్లడించలేనని స్పష్టం చేసిన ఎంపీ



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం సుదీర్ఘంగా విచారించారు. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో సుమారు ఏడు గంటల పాటు ఈ విచారణ సాగింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీలో జరిగిన అక్రమాలు, లైసెన్సుల కేటాయింపులు, మనీలాండరింగ్ అంశాలపై అధికారులు ప్రధానంగా దఅష్టి సారించినట్లు తెలుస్తోంది.

**- విజయసాయిరెడ్డి వాంగ్మూలం ఆధారంగా ప్రశ్నలు**

ఈ విచారణలో భాగంగా, ఇప్పటికే ఈడీ విచారణ ఎదుర్కొన్న విజయసాయిరెడ్డి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బఅందం (సిట్)

2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. 7 గంటల పాటు కేటీఆర్ విచారణ

- కేటీఆర్ వాంగ్మూలం రికార్డు చేసిన సిట్ అధికారులు
- సిట్ విచారణకు పూర్తిగా సహకరించానన్న కేటీఆర్
- ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటామన్న కేటీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అనంతరం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సుమారు ఏడు గంటల పాటు జరిగిన ఈ విచారణలో తాను అధికారులకు పూర్తిగా సహకరించానని వెల్లడించారు. అయితే, ఈ మొత్తం వ్యవహారం కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దఅష్టిని మళ్లించేందుకు కాలక్షేప కథాచిత్రం నడుపుతోందని ఆయన ఎద్దేవా చేశారు. తమ పై బురద జల్లడమే లక్ష్యంగా ఈ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో , కొన్ని మీడియా సంస్థల్లో ప్రచారం జరుగుతున్న హీరోయిన్ల ఫోన్ ట్యాపింగ్ అంశంపై కేటీఆర్ సూటిగా స్పందించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి వారిని బెదిరించినట్లు బయట విపరీతంగా ప్రచారం

2లో..

## అండమాన్ దీవుల పేర్లు మార్చాలని డిమాండ్

### - ప్రధాని మోదీకి కవిత లేఖ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అండమాన్ నికోబార్ దీవుల పేరు మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఈ దీవులకు ఆజాద్ హింద్ దీవులుగా పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. బ్రిటీష్ కాలం నాటి పేర్లను కొనసాగించడం అంటే ఇంకా బానిసత్వ చిహ్నాలను మోయడమేనని కవిత తన లేఖలో పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ చిరకాల డిమాండ్?కు మద్దతు తెలపడం ద్వారా, జాతీయస్థాయిలో తెలంగాణ జాగృతి గొంతుకను వినిపించాలని ఆమె భావిస్తున్నారు. అండమాన్ అనే పేరు

2లో..

## ఇరాన్‌పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు

### - భారీగా ఆయుధాలు తరలిస్తున్న అమెరికా




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయా అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇరాన్ లక్ష్యంగా మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

2లో..

## మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ.3.70 కోట్లు విడుదల

### - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో నిధులు విడుదల



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతర అంగరంగా వైభవంగా జరుగుతోంది. లక్షలాదిగా భక్తులు గిరిజన దేవతలను దర్శించుకోవడానికి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం మహా జాతర కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు

2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ కీలక ప్రకటన

### - తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సజ్జనార్ విజ్ఞప్తి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కె. టి. రామారావు సిట్ విచారణకు హాజరైన అంశంపై సిట్ చీఫ్ సజ్జనార్ కీలక ప్రకటన చేశారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్?లో దర్యాప్తు అధికారి ముందు హాజరైన ఆయనను సిట్ బృందం సుదీర్ఘంగా ప్రశ్నించి, కీలక అంశాలపై వివరాలను సేకరించింది. కేసులోని వివిధ కోణాలను నిశితంగా పరిశీలిస్తున్నామని,

2లో..

# డీఎంకే సర్కార్‌కు కౌంట్ డౌన్

చేస్తామని ప్రధాని మోడీ తెలిపారు. తమిళనాడు మార్పు కోరుకుంటోందన్నారు. డీఎంకే ప్రభుత్వాని ప్రజలు ఇప్పటికే రెండుసార్లు అవకాశం ఇచ్చారని, అయినా విఫలమైందని మోడీ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, అలాగే డీఎంకే కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సడలిపోయిందని ఆయన తెలిపారు.

### తమిళనాడుకు మేం చేసింది ఇదీ

గత 11 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు 3 లక్షల కోట్ల నిధులు ఇచ్చిందని ప్రధాని మోడీ గుర్తుచేశారు. ఇది గత యూపీఏ ప్రభుత్వ హయాంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువన్నారు. అయినా డీఎంకే సర్కార్ ఈ నిధుల్ని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైందన్నారు. మేడ్ ఇన్ ఇండియా, హై స్పీడ్ వందే భారత్?ను తమిళనాడుకు తీసుకువస్తున్నామని మోడీ తెలిపారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో తమిళనాడులో రైల్వే ప్రాజెక్టులకు ఇచ్చిన నిధుల కంటే 7 రెట్లు ఎక్కువ నిధులు తాము ఇచ్చామని మోడీ గుర్తుచేశారు.

### ఇది కీలక సమయం-కలిసి రండి

భారత్ ఇవాళ అనేక అంతర్జాతీయ ఒప్పందాలపై సంతకం చేస్తోందని ఈ కీలక సమయంలో, కేంద్రంతో కలిసి పనిచేసే ప్రభుత్వం వృద్ధికి చాలా అవసరమని మోడీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ముద్ర పథకం తమిళనాడు ప్రజలకు ఎంతో మేలు చేసిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఔషధాలు, వైద్య పరికరాల తయారీకి ఎన్డీఏ మద్దతు ఇస్తుందన్నారు. ఎన్డీఏకు వేసే ప్రతి ఓటు డ్రగ్ మాఫియాకు వ్యతిరేకంగా వేసే ఓటన్నారు. జీ ముఖ్యమంత్రి జె.జయలలిత చేసిన పనులను మోడీ ప్రశంసించారు. కాశీలో తాము తమిళ చైర్?ను ఏర్పాటు చేసామని గుర్తుచేశారు. డిఎంకె తమిళ సంస్కృతికి శత్రువన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు.. ఎంపీ మిథున్ రెడ్డి విచారణ పూర్తి

సేకరించిన కీలక సాక్ష్యాధారాలను మిథున్ రెడ్డి ముందు ఉంచి ప్రశ్నించినట్లు సమాచారం. మద్యం కంపెనీలకు అనుకూలంగా నిబంధనలు మార్చడంలో ఎవరి ఒత్తిడి ఉంది? నిధులు ఏ మార్గాల్లో మళ్లాయి? అనే అంశాలపై అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని బ్యాంక్ లావాదేవీలు, డిజిటల్ సాక్ష్యాలపై కూడా ఆయన నుంచి వివరణ కోరినట్లు సమాచారం.

### ఏపీ సిట్ సేకరించిన సాక్ష్యాల ఆధారంగా మరికొన్ని ప్రశ్నలు

ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సాగిన ఈ విచారణ ముగిసిన అనంతరం, మిథున్ రెడ్డి బయటకు వచ్చినప్పుడు మీడియా ప్రతినిధులు ఆయనను పలకరించే ప్రయత్నం చేశారు. అయితే, ఆయన ఎటువంటి ప్రకటన చేయకుండానే కారులో వేగంగా వెళ్లిపోయారు. విచారణలో ఆయన చెప్పిన సమాధానాలపై అధికారులు సంతఅప్తి చెందారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ కేసులో మరికొంత మంది కీలక నేతలకు కూడా నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

### ృమరోసారి పిలుస్తారా లేదా అన్నదానిపై సస్పెన్స్

రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తు వేగవంతం కావడం, ఇప్పుడు దానికి ఈడీ మనీ లాండరింగ్ కోణాన్ని జత చేయడంతో వైసీపీ నేతల్లో ఆందోళన మొదలైంది. మద్యం అక్రమాల ద్వారా వేల కోట్లు చేతులు మారాయని ఇప్పటికే టీడీపీ కూటమి ప్రభుత్వం ఆరోపిస్తఖంది. ఇప్పటికే అవినీతి కేసుల్లో సిట్ దూకుడుగా విచారణ జరుపుతోంది. కీలక నిందితుల్ని అరెస్టు చేసింది. ఈడీ విచారణ తుది దశకు చేరుకుంటే మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. ఈ వ్యవహారం రానున్న రోజుల్లో ఏపీ రాజకీయాల్లో మరిన్ని ప్రకంపనలు సఅష్టించనుంది.

# కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలంటే బ్యాంకర్లు సహకరించాలి

తరహా పరిశ్రమలకు బ్యాంకులు ఉదారంగా రుణాలు అందించి ప్రోత్సహించాలని చంద్రబాబు సూచించారు.

### వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూయర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబానికో పారిశ్రామికవేత్త విధానం విజయవంతం కావాలంటే బ్యాంకర్ల తోడ్పాటు అత్యవసరమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సర్వీస్ సెక్టార్‌ను బలోపేతం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పీపీపీ ప్రాజెక్టులకు కేంద్రం ఇచ్చే వీజీఎఫ్ నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. దీనితో పాటు ప్రకృతి సేద్యాన్ని విస్తరించేందుకు , గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు బ్యాంకులు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు రావాలని ఆయన కోరారు.

### ృకలెక్టర్ల భాగస్వామ్యం క్షేత్రస్థాయి పర్యవేక్షణ

బ్యాంకింగ్ సేవలు , ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతో, ఇకపై జరిగే ఎస్‌ఎల్‌బీసీ సమావేశాలకు జిల్లాల కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల జిల్లాల వారీగా ఉన్న ఆర్థిక అవసరాలు, రుణాల పంపిణీలో ఎదురవుతున్న ఇబ్బందులపై స్పష్టత వస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం బ్యాంకర్లు, ప్రభుత్వం ఒక టీమ్‌లా పనిచేయాలని, ఏపీని మళ్ళీ అగ్రగామిగా నిలబెట్టడంలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని చంద్రబాబు నాయుడు అన్నారు.

# బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోండి

వల్లించినట్లుగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబం అలీబాబా-420 దొంగల మాదిరిగా దోపిడీకి పాల్పడిందని మహేశ్ గౌడ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ స్టువర్ట్‌పురం దొంగల బ్యాచ్‌లా మారిందన్నారు. ఆరనీకుమా ఈ కార్తీకదీపం అనే ముందు, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోవాలని సెటైర్లు వేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ మాట్లాడటం పూర్తిగా హాస్యాస్పదమన్నారు. తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేదని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు చాలా తీవ్రమైనదని, దీనిని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని స్పష్టం చేశారు. అధికారులకు కూడా పరిమితులు ఉంటాయని అన్నారు.

కాళేశ్వరం అవినీతిపై కేసీఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్‌ను తాను నేరుగా ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అలాగే బీజేపీ నేతలపై ఉన్న ఈడీ కేసులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ కీలక ప్రశ్న లేవనెత్తారు. దేశ భద్రతకు ముప్పుగా మారే శక్తులపై మాత్రమే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని, అలాంటప్పుడు సినిమా వాళ్ల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. సినీ తారల ఫోన్లు ట్యాప్ చేయడం వెనుక ఉద్దేశం ఏంటని నిలదీశారు. నక్సలైట్లతో లావాదేవీలు జరుగుతున్నాయన్న అనుమానంతో తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని తెలిపారు. కల్వకుంట్ల కవితను తాను ఎప్పుడూ చెల్లెలుగానే గౌరవిస్తానని, ఆమె ఇప్పటికైనా నిజాలు మాట్లాడుతున్నందుకు స్వాగతిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో తగాదాలకు అసలు కారణం వాటాల పంపకంలో తేడాలేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పాలనలో కేవలం మూడు నెలల్లోనే 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించారు. తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

జరుగుతోంది.. ఇది వాస్తవమా కాదా అని నేను సిట్ అధికారులనే నేరుగా అడిగాను. దానికి వారు అలాంటిదేమీ లేదని, అది వాస్తవం కాదని స్పష్టం చేశారు అని కేటీఆర్ వెల్లడించారు. కేవలం తమ వ్యక్తిత్వ హననానికి పాల్పడటానికే ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రచారాలను ప్రభుత్వం లీకుల రూపంలో వదులుతోందని ఆయన ధ్వజమెత్తారు. తాను సిట్ అధికారులను బెదిరించినట్లుగా ప్రచారం చేశారని, కాంగ్రెస్ వాళ్లుక ఎలా తెలిసిందని ప్రశ్నించారు. విచారణ సమయంలో జరుగుతున్న లీకులపై అధికారులను గట్టిగా నిలదీశానని కేటీఆర్ తెలిపారు. విచారణ గదిలో ఉన్న అంశాలు బయటకు ఎలా వస్తున్నాయని, ఒకవేళ తానే లీకులు ఇచ్చానని అనుకుంటే.. తన ఎదురుగా ఉన్న అధికారుల ఫోన్లను కూడా సీజ్ చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. గతంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థలు ఎలా ఉండేవో, ఇప్పుడు ఎలా ఉన్నాయో అందరికీ తెలుసని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం దురదఅష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాధాకిషన్ రావుతో తనను ముఖాముఖి కూర్చోబెట్టలేదని స్పష్టం చేశారు. విచారణలో తనతో పాటు ఏ రావు లేరన్నారు. చివరగా, ఎన్ని కుట్రలు చేసినా ప్రజల పక్షాన పోరాటాన్ని ఆపబోమని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక, రైతుల సమస్యలను పరిష్కరించలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి కేసులతో కాలక్షేపం చేస్తోందని విమర్శించారు. ఈ లీకులను, తప్పుడు ప్రచారాలను పార్టీ శ్రేణులు , ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తాము చట్టానికి కట్టుబడి ఉంటామని, న్యాయస్థానాల్లోనే అన్ని విషయాలు తేలుతాయని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# అండమాన్ దీవుల పేర్లు మార్చాలని డిమాండ్

బ్రిటిష్ నావికుల ద్వారా ప్రాచుర్యంలోకి వచ్చిందని, దానికి బదులుగా నేతాజీ ఆశయాలకు ప్రతీకగా ఆజాద్ హింద్ అని పేరు పెట్టడమే భారతీయ వీరుడికి ఇచ్చే నిజమైన గౌరవమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ నెల 26న 'ఎక్స్' వేదికగా జరగబోయే డిజిటల్ ఉద్యమం ద్వారా ఈ డిమాండ్?ను దేశవ్యాప్తం చేయాలన్నది ఆమె వ్యూహం. అండమాన్ దీవుల పేరు మార్చాలనే డిమాండ్ నిన్న మొన్నటిది కాదు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ సహకారంతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అండమాన్ దీవులను ఆక్రమించినప్పుడు, ఆయనే స్వయంగా వీటికి షహీద్, స్వరాజ్ అని పేర్లు పెట్టారు. ఆనాటి నుంచి నేతాజీ అభిమానులు ఈ పేర్లను అధికారికం చేయాలని కోరుతూనే ఉన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఈ దీవుల పేరును ఆజాద్ హింద్ గా మార్చాలని పార్లమెంటు లోపల, వెలుపల అనేకసార్లు పోరాటం చేసింది. ఈ డిమాండ్లను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం 2018లో అండమాన్?లోని మూడు ప్రధాన దీవుల రాస్ ఐలాండ్, నీల్ ఐలాండ్, హావ్ లాక్ ఐలాండ్ పేర్లను నేతాజీ సుభాష్ చంద్రబోస్ ద్వీపం, షహీద్ ద్వీపం, స్వరాజ్ ద్వీపంగా మార్చింది. అయితే, మొత్తం ఆర్చిపెలాగో దీవుల సముదాయం పేరును మార్చాలన్నది ఇప్పుడు కవిత లేఖలో ప్రధానంగా ప్రస్తావించిన అంశం. లక్ష్యశుద్ధి, చిత్తశుద్ధి ఉన్న నాయకులంతా నేతాజీని స్ఫూర్తిగా తీసుకోవాలని కవిత కోరడం వెనుక బలమైన రాజకీయ సందేశం కనిపిస్తోంది. దేశ భద్రత, జాతీయ సమగ్రత విషయంలో నేతాజీ చూపిన మార్గం నేటి తరానికి అవసరమని ఆమె గుర్తు చేస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లో ఈ డిమాండ్ బలపడేలా ఉద్యమిస్తామని చెప్పడం ద్వారా, ప్రాంతీయ అంశాలతో పాటు జాతీయ స్థాయి ప్రాధాన్యత ఉన్న చారిత్రక అంశాలపై కూడా తెలంగాణ జాగృతి దృష్టి సారిస్తోందని స్పష్టమవుతోంది. కేంద్ర ప్రభుత్వం ఈ లేఖపై ఎలా స్పందిస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఇరాన్‌పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు

ఇరాన్ తమ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తే, అమెరికా నుంచి మరోసారి భీకర దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అణు ఆయుధాల తయారీకి ఇరాన్ ప్రయత్నిస్తే సహించేది లేదని, అవసరమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని ట్రంప్ తేల్చిచెప్పారు.

### సైనిక మోహరింపుతో ఉద్రిక్తత

ట్రంప్ హెచ్చరికలకు తగ్గట్టుగానే క్షేత్రస్థాయిలో అమెరికా సైనిక కదలికలు వేగవంతమయ్యాయి. అత్యాధునిక యుఎస్?ఎస్ అబ్రహం లింకన్ ఎయిర్?క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్?ను అమెరికా అరేబియన్ సముద్రం/పర్షియన్ గల్ఫ్ దిశగా తరలిస్తోంది. దీనికి తోడు ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగల్ జెట్?లు, గగనతలంలోనే ఇంధనం నింపే కేసీ-135 ఎయిర్?క్రాఫ్ట్?లను అమెరికా సిద్ధం చేసింది. ఇరాన్ క్షిపణి దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు థాడ్, పేట్రియాట్ వంటి శక్తివంతమైన యాంటీ మిస్సైల్ సిస్టమ్స్?ను మధ్యప్రాచ్యంలో మోహరించారు. ఇజ్రాయెల్, ఖతార్ వంటి మిత్రదేశాల్లో కూడా రక్షణ వ్యవస్థలను అమెరికా మరింత పటిష్టం చేయడం గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతకు అద్దం పడుతోంది.

### అణు కేంద్రాలపై ఆందోళన

గత ఏడాది జూన్?లో అమెరికా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. ఫోర్డో అణు కేంద్రంపై జరిగిన బంకర్ బస్టర్ దాడుల తర్వాత అక్కడి నుంచి సుమారు 400 కిలోల సుసంపన్న యురేనియం అదృశ్యమైందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఏడు నెలలుగా అంతర్జాతీయ అణు శక్తి సంస్థ తనిఖీలు నిలిచిపోవడంతో ఇరాన్ రహస్యంగా అణు ఆయుధాలను తయారు చేస్తోందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

### శాంతి చర్చలకు అవకాశం ఉందా?

యుద్ధ వాతావరణం కనిపిస్తున్నప్పటికీ, ట్రంప్ 'బోర్డ్ ఆఫ్ పీస్' అనే కొత్త అంతర్జాతీయ సంస్థను ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. గాజా సమస్యతో పాటు ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపనకు ఈ సంస్థ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. అయితే, ఇరాన్ తన ప్రాక్సీల ద్వారా హోర్ముజ్ జలసంధిలో నౌకలను అడ్డుకోవడం లేదా ప్రతీకార దాడులకు దిగడం వంటివి చేస్తే పరిస్థితి చేజారిపోయే ప్రమాదం ఉంది. ఇజ్రాయెల్ కూడా తమ ఐరన్ డోమ్, అరో సిస్టమ్స్?తో అప్రమత్తంగా ఉంది. మొత్తానికి ట్రంప్ మాటల్లో బెదిరింపులు ఉన్నప్పటికీ, చర్చలకు కూడా దారులు తెరిచే ఉంచినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ.3.70 కోట్లు విడుదల

మంజూరు చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల శాఖలు సంయుక్తంగా రూ. 3.70 కోట్లు నిధులు విడుదల చేశాయి. కాగా, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఈ నిధులు మంజూరు అయ్యేలా చొరవ తీసుకున్నారు. కాగా, మేడారం మహా జాతరకు భారీ సంఖ్యలో భక్తులు వస్తున్నందున.. మెరుగైన సదుపాయాలు కల్పించడానికి నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇదే కాకుండా గతంలో కూడా కేంద్ర పర్యాటక శాఖ నిధులు మంజూరు చేసింది.

మేడారంతో పాటు దాని చుట్టుపక్కల ఉన్న ములుగు, లక్నవరం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించానికి రూ. 80 కోట్లు ఇచ్చింది. గిరిజన సర్క్యూట్ పేరిట పర్యాటకులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ నిధులు విడుదల చేసింది. అంతకుముందు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం రూ. 140 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే.మరోవైపు, జనవరి 28 నుంచి ప్రారంభం కానున్న మేడారం మహా జాతరకు వచ్చే ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే, తెలంగాణ ఆర్టీసీ సమన్వయంతో ప్రత్యేక రవాణా ఏర్పాట్లు చేశాయి. దక్షిణ మధ్య రైల్వే 28 స్పెషల్ ట్రైన్లు నడపనున్నట్లు ప్రకటించింది. అయితే మేడారం గ్రామానికి నేరుగా రైలు మార్గం లేదు. కానీ సమీపంలోని వరంగల్, కాజీపేట స్టేషన్లకు చేరుకోవడానికి ఈ రైళ్లు ఎంతో ఉపయోగపడనున్నాయి.

జనవరి 28, 29 తేదీల్లో ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని రైల్వే శాఖ వెల్లడించింది. ఈ ప్రత్యేక రైళ్లు ప్రధానంగా సికింద్రాబాద్ నుంచి మంచిర్యాల, సిర్పూర్ కాగజ్?నగర్ మార్గాల్లో రైళ్లు నడవనున్నాయి. అంతేకాకుండా నిజామాబాద్ నుంచి వరంగల్?కు, కాజీపేట నుంచి ఖమ్మం, ఆదిలాబాద్ ప్రాంతాలకు స్పెషల్ రైళ్లు నడుస్తాయి. కాగా, మేడారం జాతరకు వచ్చే భక్తులు వరంగల్ లేదా కాజీపేట స్టేషన్లలో దిగిన తర్వాత అక్కడి నుంచి మేడారం చేరుకోవడానికి తెలంగాణ ఆర్టీసీ భారీగా బస్సులను ఏర్పాటు చేస్తోంది. రైల్వే స్టేషన్ల వద్దే ప్రత్యేక బస్ పాయింట్లను ఏర్పాటు చేస్తోంది. గతంలో కంటే ఈసారి సమన్వయం మెరుగ్గా ఉండటంతో ప్రయాణికులకు నిరీక్షణ సమయం తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ కీలక ప్రకటన

ఇప్పటికే అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాలతో కేటీఆర్ ఇచ్చిన సమాధానాలను విశ్లేషిస్తున్నామని సిట్ చీఫ్ సజ్జనార్ వెల్లడించారు. విచారణకు సహకరించిన కేటీఆర్?కు సాక్షులను ప్రభావితం చేయవద్దని సూచించామని, అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని స్పష్టం చేశారు. ఈ విచారణ కేవలం క్రైమ్ నంబర్ 243/2024 కు సంబంధించి, వేలాది మంది సామాన్య పౌరులు, రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తుల ఫోన్లను అక్రమంగా, అనధికారికంగా ట్యాపింగ్ చేసిన ఆరోపణల మీదనే సాగిందని సజ్జనార్ చెప్పారు. దర్యాప్తు సంస్థలు చట్టప్రకారం, అత్యంత వృత్తిపరంగా తమ పనిని నిర్వహిస్తున్నాయని సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ కేసులో ప్రతి అంశాన్ని నిష్పాక్షికంగా విచారిస్తున్నామని, చట్టం ముందు అందరూ సమానులేనని ఆయన స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కేవలం భద్రతా కారణాల దృష్ట్యా జరిగిందని, ఇందులో ఎటువంటి చట్టవిరుద్ధత లేదంటూ కొన్ని మీడియా సంస్థలు, వ్యక్తులు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు.

విచారణల అంశంపై బయట జరుగుతున్న ప్రచారానికి సిట్ కు సంబంధం లేదన్నారు. ఇటువంటి నిరాధారమైన, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం దర్యాప్తును పక్కదారి పట్టించడమేనని సజ్జనార్ మండిపడ్డారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో ఎలాంటి సంబంధం లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న వాదనలను పరిగణనలోకి తీసుకోబోమని తేల్చి చెప్పారు. ప్రజలు ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, కేవలం అధికారిక మార్గాల ద్వారా వెల్లడయ్యే వాస్తవాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. దర్యాప్తుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు చట్టబద్ధంగా వెల్లడిస్తామని, సోషల్ మీడియాలో లేదా ఇతర వేదికలపై వస్తున్న ఊహాజనిత వార్తలను వ్యాప్తి చేయవద్దని ఆయన కోరారు. దర్యాప్తు నిష్పాక్షికంగా కొనసాగుతుందని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఈ ప్రెస్ స్టేట్‌మెంట్ ద్వారా స్పష్టం చేశారు.

# మేరు సంఘం నిజామాబాద్ జిల్లా, నగర , అనుబంధ సంస్థల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారశీ



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) మేరు సంఘం నిజామాబాద్ జిల్లా, నగర , అనుబంధ సంస్థల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిజామాబాద్ నగరంలోని మేరు సంఘంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూరు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై నూతనంగా ఎన్నికైన జిల్లా, నగర , అనుబంధ సంస్థల కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మేరు సంఘం సామాజిక సేవ, ఐక్యత మరియు అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తోందని ప్రశంసించారు. సంఘాలు ప్రజల మధ్య సమన్వయం పెంచుతూ, యువతను నాయకత్వం వైపు ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ,అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో సంఘాల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.మేరు సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హన్మంత్ రావు , నగర అధ్యక్షులు వెన్ను దేవానంద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, నూతన కార్యవర్గ సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. సంఘం భవిష్యత్తులో మరింత బలోపేతమై, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా, నగర , అనుబంధ సంస్థల నాయకులు, ఆలయ కమిటీ, టైలర్ కమిటీ సభ్యులు,సీనియర్ సభ్యులు, యువజన విభాగ ప్రతినిధులు, నాయకులు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష

**- రూ.6లక్షల జరిమానా**

**- తీర్పు వెల్లడించిన ఆర్‌ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం (ఖీూయాఈ) కఠిన చర్యలు అమలు చేస్తోంది. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 48/2017 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ బీట్, చామల రేంజ్ అటవీ పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, కృష్ణగిరి జిల్లా కు చెందిన మురుగన్ , కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**- రక్తదాన శిబిరం నిర్వహించిన టీడీపీ నేతలు**

**జగ్గయ్యపేట** యన్.టి.ఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గల ఉక్కు కళాశాల లో మంత్రి లు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కెడిసిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదానం లో ఐ- టిడిపి రాష్ట్ర నాయకులు తుమ్మల చైతన్య ,పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు ఉచితంగా రక్తాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్లెల సీతమ్మ,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, శ్రీరాం ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సీనియర్ నేత కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**హైదరాబాద్** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు, ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీశ్ కుటుంబానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అండగా నిలిచారు. పార్టీలో మొదటి నుండి క్రియాశీలకంగా వ్యవహరించిన కుసుమ జగదీశ్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించారు. జగదీశ్ కుమార్తె సుకీర్తి మెడిసిన్ చదవడానికి ప్రయత్నిస్తున్న విషయం గురించి పార్టీ నాయకుల ద్వారా కేసీఆర్ తెలుసుకున్నారు. ఆమె మెడిసిన్ చదవడానికి అవసరమైన ఫీజు చెక్కును శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో సుకీర్తికి అందజేశారు. మంచిగా చదువుకోవాలని, కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సుకీర్తిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు.

# మంత్రి అనగాని సత్యప్రసాద్ సంస్కారం మరిచి మాట్లాడుతున్నారు

**విజయవాడ** ఎపి మంత్రి అనగాని సత్యప్రసాద్ సంస్కారం మరిచి మాట్లాడుతున్నారని వైసిపి మాజీ మంత్రి పేర్ని నాని తెలిపారు. మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి పై అవాకులు, చవాకులు పేల్చుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అనగాని ఎపి మంత్రి కావడం మన ఖర్మ అని విమర్శించారు. పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకున్నారని, ఆ పాస్ పుస్తకాల్లో క్యూఆర్ కోడ్ ఓపెన్ కావడం లేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వే చేసి ఒక్క పాస్ పుస్తకం అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. జగన్ హయాంలో ఇచ్చిన పాస్ పుస్తకాలు తీసుకుని కొత్త పాస్ పుస్తకాలు ఇస్తున్నారని పేర్నినాని మండిపడ్డారు. రూ. 25 కోట్లు ఇస్తే పార్టీ మారతానని అనగాని సత్యప్రసాద్ అన్నారని, రూ.25 కోట్లు ఇవ్వడానికి ఆనాడు వైఎస్ జగన్ అంగీకరించలేదని తెలియజేశారు. రెవెన్యూ వ్యవస్థ గురించి రెవెన్యూ మంత్రికి ఏమైనా తెలుసా? అని ప్రశ్నించారు. తక్కెళ్ల పాడులో కూటమి ప్రభుత్వం మొదలు పెట్టిన సర్వే ఎందుకు కొనసాగించడం లేదు? అని.. రెండేళ్లలో ఎవరి సమస్య తీర్చారు? అని నిలదీశారు. వైఎస్ జగన్ చేపట్టిన భూసర్వేను మీరెందుకు ఫాలో అవుతున్నారు? అని జగన్ నిర్ణయాలు వాడుకుంటూ.. ఆయనపైనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ 6 వేల గ్రామాల్లో సమగ్ర భూసర్వే పూర్తి చేశారని, 6వేల గ్రామాల్లో సర్వే కోసం వాడిన ఎక్విప్ మెంట్ నే ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వాడుతున్నారని పేర్ని నాని దుయ్యబట్టారు.

# కర్ణాటకలో బైక్ ట్యాక్సీ సేవలపై నిషేధాన్ని ఎత్తివేత

**బెంగళూరు** గతేడాది జూన్‌లో కర్ణాటకలో బైక్ ట్యాక్సీలపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయితే సింగిల్ బెంచ్ ఇచ్చిన ఈ తీర్పును తాజాగా కర్ణాటక హైకోర్టు పక్కన పెట్టింది. కర్ణాటకలో బైక్ ట్యాక్సీ సేవలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇందుకగానూ పలు నిబంధనలు కూడా అమలు చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. బైక్ ట్యాక్సీలను ఇకపై వాణిజ్య వాహనాలుగా పరిగణిస్తారు. బైక్ ట్యాక్సీలు ఉపయోగించేందుకు వాహన యజమానులు ముందుగా లైసెన్స్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలి. అగ్రిగేటర్లు కూడా కొత్త దరఖాస్తు సమర్పించుకోవాలి. మరి కర్ణక నిషేధం తర్వాత బైక్ ట్యాక్సీలకు పూర్వ వైభవం వస్తుందో.. లేదో..

# కంటోన్మెంట్ బిజెపితోనే అభివృద్ధి:బానుక నర్మదా

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) బోర్డు సాధారణ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో సివిల్ మెంబర్ భానుక నర్మదా మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కేవలం భాజపాతోనే అభివృద్ధి బాటలో పయనిస్తోందని బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా పేర్కొన్నారు. అలాగే గత సంవత్సరంలో సుమారు పదిహేను కోట్ల రూపాయలతో ఎనిమిది వార్డుల్లో అభివృద్ధి చేసినట్లు ఆమె తెలిపారు.అలాగే నిన్న బోర్డు సమావేశంలో పలు అంశాలపై కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు రాజీవ్,సిఇవో అరవింద్ కుమార్ ద్వివేది చర్చ జరిగింది.కేంద్రం నుంచి "303"కోట్లు నిధులు మంజూరు అయిన విషయం అందరికి తెలిసిందే! కొత్తగా మరో పదమూడు కోట్ల రూపాయలు బోర్డు ఖాతాలో జమ అయినట్లు అధికారులు వెల్లడించారు ఇది నిజంగా శుభవార్తని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు భానుక నర్మదా.గత సంవత్సరం 14/11/25 జూబ్లీ బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో కేంద్ర రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న "సీ"ల్యాండ్ లో చిరు వ్యాపారులు నిర్వహిస్తున్న దుకాణాలను తొలగించిన విషయం తెలిసిందే! ఆ రోజు సంఘటన స్థలాన్ని పరిశీలించి చిరు వ్యాపారులకు భరోసా ఇస్తు నేను ఉన్నాను మీకు ఏమి కాదన్నారు.అయితే వ్యాపార సముదాయాలను కూల్చిన నేపథ్యంలో ఎంపీ ఈటల రాజేందర్ జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో తిరిగి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేయాలని నేషనల్ కమీషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అధికారులు టెండర్ ప్రక్రియ కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇదంత కేవలం భాజపా



మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విజయం అన్నారు.కంటోన్మెంట్లో ప్రజలు పన్నుల భారంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,పన్నుల పెంపు విషయంలో పునరాలోచించాలని కనీసం ఇరవై నుంచి ముప్పై శాతం తగ్గించాలని బోర్డు సమావేశంలో చెప్పినట్లు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా తెలిపారు.
త్వరలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకి కేంద్రం మరో పదిహేను,ఇరవై కోట్లు "గ్రాంట్ విడుదల చేసే ఆలోచనలో ఉన్నట్లు విలేకరుల సమావేశంలో నర్మదా పేర్కొన్నారు.

**బోర్డు ప్రాంగణంలో భాజపా సంబరాలు:**

జూబ్లీ బస్ స్టేషన్ సమీపంలోని కేంద్ర రక్షణ శాఖ పరిధిలో ఉన్న



వ్యాపార సముదాయాలను ఇటీవల కూల్చి వేసిన నేపథ్యంలో మల్కాజ్ గిరి ఎం.పి ఈటెల రాజేందర్ జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేసిన విషయం విదితమే!తిరిగి వ్యాపార సముదాయాలను నెలకొల్పడానికి ఆదేశాలు జారీ అయిన నేపథ్యంలో ఎంపీ ఈటెల రాజేందర్ చిత్రపటానికి భాజాపా నాయకులు పాలభిషేకం నిర్వహించారు. పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వారికి తిరిగి జీవనోపాధి కల్పించేందుకు ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే వ్యాపార సముదాయాలకు టెండర్ ప్రక్రియ నిర్వహించి అందరికి న్యాయం జరిగే విధంగా అధికారులు,నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా చొరవ తీసుకుంటారని బిజెపి సీనియర్ నాయకులు బి.ఎన్.శ్రీనివాస్ వెల్లడించారు.

## వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పులింటి మమత ఏకగ్రీవం

**-వార్డు సభ్యుల హక్కుల పరిరక్షణకు,సంక్షేమం**

**- అభివృద్ధి కి కృషి చేస్తా**

**-వార్డు సభ్యుల సంక్షేమ సంఘం నూతన ఉపాధ్యక్షురాలు : పులింటి మమత - పెద్దులు**



భీంగల్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా, బాల్కొండ నియోజకవర్గం, భీంగల్ మండలంలోని పురాణిపేట గ్రామ 10వ వార్డు సభ్యురాలు పులింటి మమత - పెద్దులు ను వార్డు సభ్యుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గురువారం హైదరాబాద్?లో నిర్వహించిన సంఘ సమావేశంలో, సంఘ వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు అందే బీరన్న అధ్యక్షతన ఈ ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా నూతన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మమత మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు బీరన్నకు, రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే, రాష్ట్రవ్యాప్తంగా వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, వారి హక్కుల కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని ఆమె పేర్కొన్నారు. వార్డు సభ్యుల సంక్షేమం,అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

## విద్యకు తొలి అడుగు - చిన్నారులకు అక్షరాబ్యాసం

**- అంగన్వాడీ టీచర్ : శోభారాణి**





వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని జగిత్యాల బస్టాండ్ ఏరియా అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం వసంతపంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ శోభారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాలు పరిచయం చేస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ శోభారాణి మాట్లాడుతూ వసంతపంచమి రోజున అక్షరాభ్యాసం చేయడం శుభప్రదమని, ఇది చిన్నారుల విద్యా జీవితానికి మంచి ఆరంభమని తెలిపారు. పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు తల్లిదండ్రులు నిరంతరం సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా విజయ,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా డ్రైవింగ్ - బస్ డ్రైవర్ కు రెండేళ్ల జైలు శిక్ష

**- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : శ్రీనివాస్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) అతివేగంగా, నిర్లక్ష్యంగా బస్ నడిపి ముగ్గురి మృతికి కారణమైన వేములవాడ బస్ డిపో డ్రైవర్ వరకోలు ఐలయ్యకు వేములవాడ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా వివరాలను ఆయన వెల్లడిస్తూ - వేములవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్ గ్రామ శివారులో జరిగిన ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని, అనంతరం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, సాక్ష్యాలు, వాదనలు పరిశీలించిన కోర్టు ఈ మేరకు తీర్పు వెల్లడించిందని సిఐ శ్రీనివాస్ వెల్లడించారు.

## ప్రతిపక్ష గొంతునొక్కే కుట్రను బిఆర్ఎస్ తిప్పికొడుతుంది

**- కేటీఆర్ పై నోటీసులు - ప్రజాస్వామ్యంపై దాడి**

**- కేటీఆర్ కు సిట్ నోటీసులు - కాంగ్రెస్ భయ రాజకీయాలకు నిదర్శనం**

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నేత, నీలోజిపల్లి సర్పంచ్ : అనుముల భాస్కర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమై, ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించి కక్షసాధింపు రాజకీయాలకు దిగుతోందని బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు, నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు. "ఇది చట్టపరమైన చర్య కాదు— కాంగ్రెస్ భయానికి నిదర్శనం" అని ధ్వజమెత్తారు. మొన్న హరీష్ రావు, నేడు కేటీఆర్‌ను టార్గెట్ చేయడం ద్వారా ప్రతిపక్షాన్ని అణిచివేయాలన్న కుట్రను కాంగ్రెస్ బహిరంగంగా అమలు చేస్తోందన్నారు. రైతులు యూరియా కోసం రోడ్లెక్కుతున్నా, రైతు భరోసా అమలుకాకపోయినా, సాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నా -- వాటిపై స్పందించలేని ప్రభుత్వం అక్రమ కేసులతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆధారాల్లేవని న్యాయస్థానాలు స్పష్టంగా చెప్పినా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ ప్రతీకారంతో పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. "ఇది ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.'బిఆర్ఎస్ నాయకత్వాన్ని నోటీసులతో భయపెట్టాలనుకుంటే అది కాంగ్రెస్ అమాయకత్వం. కేసులు, నోటీసులు బిఆర్ఎస్ ను ఆపలేవు. ఎన్ని నోటీసులైనా న్యాయపరంగా ఎదుర్కొంటాం. అవసరమైతే ప్రజా పోరాటాలకు సిద్ధం" అని అనుముల భాస్కర్ హెచ్చరించారు.కేటీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక, నియంతృత్వ పాలనకు తగిన రాజకీయ సమాధానం తప్పదని ఆయన స్పష్టం చేశారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కౌన్సిలర్ బరిలో...బుట్టి లావణ్య - రమేష్

**- ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను గడప గడపకూ చేరవేస్తాం**

**- ఒకసారి ఆశీర్వదించి అవకాశం కల్పించాలి**

**- 27 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి : బుట్టి లావణ్య - రమేష్ విజ్ఞప్తి**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు కౌన్సిలర్‌గా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బుట్టి లావణ్య-రమేష్ దంపతులు బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బుట్టి లావణ్య మాట్లాడుతూ, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి, ప్రతి గడపకూ చేరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వార్డులో నెలకొన్న మౌళిక వసతుల సమస్యలు-తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, మహిళలు, యువత, వృద్ధులు, పేద వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తామని అన్నారు. ప్రజల నమ్మకమే తమ బలమని పేర్కొంటూ, సేవాభావంతో పనిచేసే అవకాశం కల్పించాలని 27వ వార్డు ప్రజలను కోరారు.ఈ సందర్భంగా, ఒక్కసారి ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలకు బుట్టి లావణ్య ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

## మైసమ్మగూడలో కలకలం

**- ఆర్థిక లావాదేవీల గొడవ - కత్తితో బాబాయ్ పై దాడి**

**- తీవ్రంగా గాయపడ్డ శంకరయ్య**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైసమ్మగూడ ప్రాంతంలో ఆర్థిక లావాదేవీల విషయంలో జరిగిన గొడవ తీవ్రంగా మారింది. రవి, మహేష్ మధ్య జరిగిన వాగ్వాదం క్షణాల్లో హింసాత్మక రూపం దాల్చింది.గొడవను అడ్డుకోవడానికి ప్రయత్నించిన మహేష్ బాబాయ్ శంకరయ్య (55)పై రవి కత్తితో దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో శంకరయ్యకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే ఆయనను సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతోంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. ఘటనకు కారణమైన ఆర్థిక లావాదేవీల వివరాలు, గొడవకు సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

## పిల్లల బంగారు భవిష్యత్తుకు మా సపోర్ట్:ముద్దంమల్లికార్జున్

**- విద్యార్థుల చదువు ఆకాశమే హద్దు,వసంతం మీ సొంతం:ముద్దం మల్లికార్జున్**

**- ఆలోచన ఉంటే అన్ని మీ సొంతం, సాహసమే మీ ఊపిరి,సాంకేతికం మీ వజ్రాయుధం**




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) విద్యార్థులు విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాన్ని అలవాటు చేసుకోవాలి ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు యువ నేత ముద్దం మల్లికార్జున్ యాదవ్ వెల్లడించారు. వసంత పంచమిని పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్ పల్లి మల్లికార్జున కాలనీలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ప్రత్యేక తరగతి గదుల్లో నూతనంగా రూపొందించిన రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ ఆజాద్,వివిధ శాస్త్రవేత్తల బొమ్మలతో కూడిన ప్రత్యేక తరగతి గదులను ప్రముఖ సామాజికవేత్త అవేర్నెస్ ట్రైనింగ్ సెంటర్ సయ్యద్ ఖజా మొయినుద్దీన్ హైమద్, పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డితో కలిసి ముద్దం మల్లికార్జున్ యాదవ్ తరగతి గదులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యతోపాటు సాంకేతిక వైజ్ఞానిక అంశాల్లో విద్యార్థులకు శిక్షణ నివ్వడం సంతోషకరమని విద్యార్థుల సైతం ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను చక్కగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 5, 6 ,7, 8 తరగతుల్లో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు పీసర్ల కల్పన వైస్ ప్రిన్సిపల్, కృష్ణ ఆర్ట్ టీచర్, సామ్యూల్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైనధి "ఓటు "

**-ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించగా, జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాణి కుముదిని దేవి జయంతి వేడుకలు



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్)1960 దశాబ్దంలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మహిళా మేయర్‌గా సేవలందించిన విద్యావేత్త, సంఘ సంస్కర్త, నిస్వార్థ రాజకీయవేత్త రాణి కుముదిని దేవి జయంతిని పురస్కరించుకుని శివానంద రిహబిలిటేషన్ హోమ్, రాందేవ్ రావు హాస్పిటల్, కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో ఘనంగా నిర్వహించారు.అట్టడుగు వర్గాలు, కుష్టు వ్యాధిగ్రస్తుల సంక్షేమం కోసం కృషి చేసిన రాణి కుముదిని దేవి సమాజం నుంచి వెలివేయబడిన కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆశ్రయం కల్పిస్తూ శివానంద రిహబిలిటేషన్ హోమ్?ను స్థాపించారు. సమాజంలోని అన్ని వర్గాలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించే లక్ష్యంతో రాందేవ్ రావు హాస్పిటల్‌ను ఏర్పాటు చేశారు. జయంతి కార్యక్రమాల్లో భాగంగా రాందేవ్ రావు హాస్పిటల్‌లో రాణి కుముదిని దేవి చిత్రపటానికి హాస్పిటల్ ఎండీ డా. కమలాకర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు, పరిపాలనా విభాగం సిబ్బంది పాల్గొని ఆమె చేసిన సేవలను స్మరించారు. శివానంద రిహబిలిటేషన్ హోమ్?లో ఏర్పాటు చేసిన రాణి కుముదిని దేవి విగ్రహానికి రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి, పృథ్వీరెడ్డి, భారతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి, సీఏఓ డా. అనంత్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జస్టిస్ జగన్నాద్ రెడ్డి సతీమణి పరిమళ జగన్మోహన్ రెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన ఉచిత శివానంద ఫిజియో రిహ్యాబ్ సెంటర్‌ను ప్రదీప్ చౌదరి ప్రారంభించారు. పరిమళ జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని జయరాం పింగళి, ఊర్మిళ పింగళి, గౌతమ్ పింగళి, సురేఖ పింగళి, విద్యాసాగర్ రావు, దీపిక ఆవిష్కరించారు.అనంతరం కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో కొత్తగా చేరిన బీఎస్సీ, జీఎన్ఎం విద్యార్థులకు లాంప్ లైటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రతిజ్ఞను మేరీ డేవిడ్, కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన విద్యార్థులతో చేయించారు.కార్యక్రమంలో రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్, సీఈవో డా. యోబు సహా హాస్పిటల్, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# "గల్లీ పంచాయతీ ఢీల్లీ"కి చేరుస్తాం మధు యాష్కీ గౌడ్

- బోర్డు సమావేశంలో వీలీనం పై చర్చ: ఎమ్మెల్యే శ్రీ గణేష్
-మా పరిధి కాదు ఢీల్లీకి వర్తమానం పంపుతాం అన్న బ్రిగేడియర్.?
-జెబిఎస్ నిర్వాసితులు పై బోర్డులో చర్చ,త్రిసభ్య కమిటీ వేయ్యాలన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్
-ఢిల్లీ స్థాయిలో కంటోన్మెంట్ బోర్డు విలీనం కోసం నా వంతు ప్రయత్నం చేస్తా
- 4 వ రోజు రిలే నిరహార దీక్షలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ సంఘీభావం
- ఢిల్లీ స్థాయిలో మేర్జ్ కోసం నా వంతు ప్రయత్నం చేస్తా మధు యాష్కీ





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో "వీలినం"పై చర్చ జోరందుకుంది.అన్ని వర్గల ప్రజలు "మేర్జ్" వైపే మొగ్గు చూపుతున్నారు.స్థానికంగా నెల కొన్న మౌళిక సమ?స్యలు ప్రజలను పట్టిపీడిస్తోంది, వీటన్నింటికీ వీలినంతోనే సమాధానం లభిస్తుందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిన్న శుక్రవారం (4 రోజు)ఉదయం కూడా రిలే నిరాహారదీక్ష వేదిక వద్ద స్వచ్ఛందంగా ప్రజల తాకిడి భారీగా కన్పించింది. అదిగాక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీక్ష చేపట్టిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి సంఘీభావం తెలిపారు.
ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఏఐసీసీ నాయకులు మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం కోసం ఢిల్లీ స్థాయిలో నా వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డును తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మొదలుపెట్టిన నిరాహార దీక్షకు 4 వ రోజు శుక్రవారం టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎఐసిసి నాయకులు మధు యాష్కి గౌడ్ దీక్షా శిబిరానికి వచ్చి తన సంఘీభావం తెలిపి శ్రీగణేష్ కంటోన్మెంట్ ప్రాంతం కోసం చేస్తున్న నిరాహార దీక్షకు తన మద్దతు తెలిపారు. అనంతరం దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు విలీనం అనేది కంటోన్మెంట్ ప్రజల న్యాయమైన డిమాండని ఆయన అన్నారు.ఈ దీక్షకు నా పూర్తి సంఘీభావంతో పాటు మద్దతు తెలియజేస్తున్న అన్నారు.కంటోన్మెంట్ ప్రజల డిమాండ్ ను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.మీ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను వెంటబెట్టుకుని రాహుల్ గాంధీని,దేశవ్యాప్తంగా ఉన్న కంటోన్మెంట్ ప్రాంతాల యంపీలను కలుస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీలకతీతంగా అన్ని ప్రాంతాల కంటోన్మెంట్ యంపీలతో రక్షణ శాఖ మంత్రిని కలిసి లేఖ అందజేస్తామని తెలిపారు. నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తే ఈ ప్రాంతంలో కూడా అభివృద్ధి పరుగులు పెడుతాయన్నారు.

ఈ రిలే నిరహార దీక్షలో టిపిసిసి మాజీ జనరల్ సెక్రటరీ బొల్లు కిషన్,జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల శ్రీధర్, అన్న నగర్ ఆటో యూనియన్ నాయకులు,రసూల్ పుర కస్తూర్బా స్కూల్ ఉపాధ్యాయులు,వికాస్ మంచ్,తాడ్ బంద్ ముస్లిం గ్రేవ్ యార్డ్ కమిటీ పెద్దలు, నియోజకవర్గంలోని పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారి మద్దతును తెలిపి నిరాహార దీక్షలో పాల్గొన్నారు.బోర్డు సమావేశంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సాధరణ బోర్డు సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ భవన నిర్మాణాల అనుమతులు విషయంలో తన జోక్యం అవసరం లేదని,ఒకవేళ ప్రజలకి ఏమైనా సమస్యలు తలెత్తుతే అప్పుడు టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన అధికారులతో చర్చించి ఇబ్బందులు తోలగిస్తాన్నారు.అలాగే జీఎలర్ నెంబర్:487 గతంలో జెబిఎస్ బస్ స్టేషన్ ప్రాంగణంలో చిరు వ్యాపారుల షెడ్లను గత నెల 14/11/25న తొలగించిన విషయం విదితమే! నిన్న బోర్డు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ కమీషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (జ్యుడిషియల్ కమిషన్)
లేఖలో పేర్కొన్నట్లు అందరికి న్యాయం జరగాలంటే "3"సభ్య కమిటీ వేసి వాస్తవాలు ఆధారంగా న్యాయం చేయాలన్నారు.మరో విషయం ఏమిటంటే ఎలివేటర్ కారిడార్ ద్వారా నష్టపోయిన భూమికి పరిహారంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖకు "303 కోట్ల,60 లక్షల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేసిన విషయం అందరికి తెలిసిందే!

కానీ మరో రెండు ఎకరాల స్థలాన్ని రక్షణ శాఖ నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం వల్ల అధినంగా మరో పదమూడు కోట్ల రూపాయలు రక్షణ మంత్రిత్వ శాఖ ఖాతాలో జమ అయినట్లు అధికారులు వెల్లడించారు. కంటోన్మెంట్ అభివృద్ధికి మరింత తోడౌతుంది.అలాగే గత నాలుగు రోజులుగా రిలే నిరాహారదీక్ష నిర్వహిస్తున్న విషయాన్ని కంటోన్మెంట్ అధ్యక్షుడు, బ్రిగేడియర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు.సానుకూలంగా స్పందించిన బ్రిగేడియర్ తన పరిధిలో లేదు,కానీ పై అధికారులకు వర్తమానం పంపుతాం అన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.శుక్రవారం ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని, కే పి హెచ్ బి 114 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రమ్యా గ్రౌండ్ వద్ద కేక్ కటింగ్ చేసి అందరికి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివ సత్యనారాయణ, , జాస్తి రమాదేవి, చిరుమామిళ్ళ ఉమా, సుబ్బారావు, , కిషోర్ కేతినేని, కే వి ఆర్ చౌదరి, ఆనందరావు, రేఖ, దొరబాబు,గద్దె సురేష్, రవి, సత్తిబాబు, సాయిచంద్ ,కె.ఆర్కె. చౌదరి, సరళ, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన

### 2026 ముగింపు సమావేశం .వేడుకల్లో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ



పటాన్ చెరు(ప్రశ్న న్యూస్) పోటీ ప్రపంచంలో రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్మెంట్, సృజనాత్మకత అవసరమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా కొల్లూరు గ్రామంలోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన--2026 ముగింపు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల వైజ్ఞానిక ఆవిష్కరణల స్టాళ్లను పరిశీలించి, వాటి ఉపయోగాలు, సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఆలోచనా విధానం, సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో మన పిల్లలు రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, సృజనాత్మకత తప్పనిసరిగా అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రాథమిక విద్య నుంచి ప్రతి నియోజక వర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తూ విద్యా రంగాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. స్కిల్ డెవలప్ మెంట్‌తో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్, అలాగే మెరుగైన వైద్య సేవలను సామాన్యులకు ఉచితంగా అందించడం తెలంగాణ ప్రభుత్వ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలోనే 90 శాతం వైద్య చికిత్సలు అందేలా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, సూపర్ స్పెషాలిటీ సేవల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజా వైద్యాన్ని పటిష్టం చేస్తున్నామని తెలిపారు.

నర్సింగ్ వృత్తిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తోందని, నర్సింగ్ విద్యార్థులు విదేశాల్లో సేవలందించేందుకు జపనీస్, జర్మన్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ అందిస్తున్నామని మంత్రి వివరించారు.విద్యార్థులు సృజనాత్మకత, స్కిల్, క్వాలిటీ, భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు.

ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, ఐక్యూ స్థాయిని పెంచుతాయని అన్నారు.ఈ ప్రదర్శనలో అద్భుతమైన ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు మంత్రి నగదు బహుమతులు, షీల్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, అంజి రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్, ఎస్సిఆర్టి డైరెక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ సీఈఓ రామకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలి



నాచారం(ప్రశ్న న్యూస్) పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన గురుకులాలను సద్వినియోగం చేసుకోవా లని నాచారం లోని మల్కాజిగిరి మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కరపత్రాలను స్థానిక మైనారిటీ నేతలతో కలిసి ప్రిన్సిపాల్ శైలజ కళాశాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఉచిత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తమ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ బైపీసీవిద్యా కోర్సుల్లో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యతో పాటు పోటీ పరీక్షలకు సమగ్ర శిక్షణ అందించడమే గురుకులాల లక్ష్యమని స్పష్టం చేశారు. తమ కళాశాలలో గత సంవత్సరం 92 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇద్దరు విద్యార్థినులు వెయ్యి మార్కులకు గాను 993 సాధించారన్నారు. మరో విద్యార్థిని కి మెడికల్ లో ఉచిత సీటు లభించిందన్నారు. మైనారిటీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ శైలజ సూచించారు. వివరాలకోసం 9154365043, 9908444128 నంబర్ల ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నేతలు ఎండీ ఫరీద్, ఎండీ ఇబ్రహీం, సయ్యద్ అబ్దుల్ రహీమ్, సయ్యద్ ఆలంపాషా, నాసిర్ షరీఫ్, సయ్యద్ శౌకత్ అలీ, ఎండీ మహబూబ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో సీపీఐ పార్టీ అభ్యర్థులు

- సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి : కడారి రాములు



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి కడారి రాములు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ పార్టీ అభ్యర్థులు బరిలోకి దిగుతారని తెలిపారు. కాంగ్రెస్ అలవెన్స్?లో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, పొత్తులు లేని నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి, సీపీఐ జిల్లా దేవరాజ్,రాజు,బట్టు రఘు, పెంట రాజేష్,మల్లేశం,విక్రమ్, కడారి మల్లేశం తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రేమకు అద్దంపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ క్యాలెండర్

- హరిత సంకల్పానికి ప్రతీకగా పర్యావరణ పరిరక్షణ సందేశం
- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర?స్ జిల్లా నాయకులు : అనుముల భాస్కర్
- గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు,మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ స్వయంగా కెమెరాలో చిత్రీకరించిన పక్షుల,ప్రకృతి అందాల ఫోటోలతో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్?ను చొప్పదండి నియోజకవర్గం, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్, బీఆరస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు అనుముల భాస్కర్ శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా కోట్లాది మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు జోగినిపల్లి సంతోష్ కుమార్ విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, మెరుగైన జీవన వాతావరణం అందించడమే లక్ష్యంగా ఈ ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఆయన స్వయంగా తీసిన పక్షుల చిత్రాలతో నూతన సంవత్సరం – 2026 క్యాలెండర్ రూపొందించడం ప్రత్యేకతగా నిలుస్తోందని అన్నారు.
ఈ కార్యక్రమంలో బీఆర?స్ పార్టీ నాయకులు, గ్రామ వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపాలిటీ లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యం గా కృషి చేయండి



మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ లోని బీజేపీ పార్టీ ఆఫీస్ లో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మునిసిపల్ ఎన్నికల కార్యాశాల మీటింగ్ నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిలుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి ,జిల్లా ఇంచార్జ్ రాజమౌళి గౌడ్ , పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ,పెద్దపల్లి జిల్లా ఎన్నికల ఇంచార్జి కొయ్యల ఏమజి ,మంథని ఎన్నికల కన్వీనర్ అర్జున్ రావు ,మంథని మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ సత్య ప్రకాష్ ,బీజేపీ సీనియర్ నాయకులు చల్లా నారాయణరెడ్డి పాల్గొని. ఈ కార్యక్రమని ఉద్దేశించి వారు మాట్లాడుతూ..మునిసిపల్ లో అని వార్డ్ లలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా ప్రతి కార్యకర్త పని చెయ్యాలి, కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యం ప్రజలు తెలియజేస్తు, అమలు కానీ దొంగ హామీలు, ప్రజల కు వివరించాలి, కేంద్రం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకలు వివరిస్తూ అభ్యర్థులు ప్రచారం నిర్వహించాలి, బడుగు బలహీన వర్గం ల అభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అని, అన్నారు... ఈ సమావేశంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్,ప్రధాన కార్యదర్శి లు సామల అశోక్, ఎడ్ల సాగర్, కో కన్వీనర్ నాంపల్లి రమేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఒజ్జల మురళి, సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, చిలువేరి సతీష్, బోయిని నారాయణ ,కోరబోయిన మల్లికార్జున్, బూడిద తిరుపతి, రాపాక శంకర్ ,విష్ణు. వేల్పుల సత్యం, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై డీజీపీకి ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ ఫిర్యాదు



**హైదరాబాద్** ఫోన్ ట్యాపింగ్ విచారణ సందర్భంగా అధికారులను కేటీఆర్, హరీశ్ రావు బెదిరించారని, విచారణ అధికారులను భయబ్రాంతులకు గురి చేసేలా మాట్లాడారని... వారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీ కి ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ పిర్యాదు చేసారు.

## మృతుడి బంగారాన్ని కొట్టేసిన

# ఆసుపత్రి సిబ్బంది

**హైదరాబాద్** సునీల్ కుమార్ హిట్ అండ్ రన్ కేసులో మరో ట్విస్ట్ ఏర్పడింది. రోడ్డు ప్రమాదం లో చనిపోయిన మృతుడి 2.2 తులాల గోల్డ్ చైన్ జీవన్ హాస్పిటల్ సిబ్బంది కొట్టేసింది. ఎమర్జెన్సీ రూమ్ లోకి వెళ్ళకముందు మృతుడి మెడలో చైన్ వుండింది. మెరుగైన చికిత్స కోసం వేరే హాస్పత్రికి తరలిస్తుండగా చైన్ లేకపోవడం కుటుంబసభ్యులు గమనించారు. మెడలో చైన్ మాయం అవ్వడంతో సరూర్ నగర్ పోలీసులకు పిర్యాదు చేసారు కుటుంబ సభ్యులు.

## విశిష్ట గోల్డ్ స్టోర్ ను ప్రారంభించిన నటి ఐశ్వర్య రాజేష్

**హైదరాబాద్** వైవిధ్య భరతమైన బంగారు వజ్రభరణాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని సినీనటి ఐశ్వర్య రాజేష్ అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో నూతనంగా ఏర్పాటుచేసినవిశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్ ను ప్రారంభించారు. విశిష్ట షో రూమ్ లో గోల్డ్ అండ్ డైమండ్ ఆభరణాలు ఎంతో అద్భుతంగా డిజైన్ చేశారన్నారు. ఇక లైట్ వెయిట్ డైమండ్ జ్యూవెలరీ అంటే ఎంతో ఇష్టపడతానన్నారు. ఇక విశిష్టలో విభిన్నంగా, సంప్రదాయ శైలిని ఆధునికతతో సమ్మిళితంగా చేసిన డిజైన్లు తనను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా గోల్డ్ పోల్కి జువెలరీపై నో వేస్టేజ్ మెకింగ్, లక్ష రూపాయల కొనగోలు పై సిల్వర్, గోల్డ్ కాయిన్స్ అందిస్తున్నట్లు విశిష్ట సీఈవో సిందుజా, ఎండి ఆనంద్ తెలిపారు.

## జైలు అధికారులు, ఖైదీలు,

# సిబ్బందికి దంత పరీక్షలు




**ఏలూరు** ఏలూరు జిల్లా జైల్లో జైలు అధికారులకు సిబ్బందికి జైల్లో ఉన్న ఖైదీలకు ఉచిత దంతా వైద్య పరీక్షలు నిర్వహించమని సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల వైద్య బృందం తెలిపింది. జిల్లా జైల్లో శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దంత వైద్యులు పావన సంధ్య, ప్రశాంత్, విష్ణు ప్రియ వీరికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 150 మంది ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు కూడా అందించామన వైద్యులు తెలిపారు.

## పత్తికొండ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**పత్తికొండ** నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పత్తికొండ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కో–ఆర్డినేటర్ గంగుల ప్రభాకర్ రెడ్డి , కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అలాగే నియోజకవర్గ సీనియర్ నాయకులు చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి , విజయ డైరీ ఛైర్మెన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డి, ఇతర నియోజకవర్గ నాయకులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేసే ఉద్యమమని స్పష్టం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు అన్నివర్గాల అభ్యున్నతికి నేరుగా లబ్ధి చేకూర్చిన ప్రభుత్వం వైయస్ఆర్ సీపీ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలవుతున్నాయని, గత ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను నిలిపివేయడం ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ శ్రేణులు మరింత ఐక్యంగా పనిచేస్తూ ప్రజల పక్షాన నిలబడి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పిలుపునిచ్చారు. అలాగే రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సమన్వయంతో పనిచేయాలని, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం అంకితభావంతో పని చేయాలని, వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజల్లో మరింత బలంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. సమావేశం చివరలో పార్టీ విజయానికి కృషి చేస్తామని కార్యకర్తలు సంకల్పం వ్యక్తం చేశారు.

## రాబోయే తరానికి ఒక విజన్ ఉన్న

# నాయకుడు లోకేష్

### ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెన్న బసప్ప



**కౌతాళం** రాష్ట్రానికి రాబోయే తరానికి ఒక విజన్ ఉన్న నాయకుడు నారా లోకేష్ అని ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెన్న బసప్ప పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తూ, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాల కోసం మీరు చూపిస్తున్న చొరవ భావి తరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, రాష్ట్ర పునర్నిర్మాణంలో మీరు సాగిస్తున్న ప్రయాణం అద్భుతం. ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఐటీ&విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని అన్నారు. జన్మదిన సందర్భంగా స్థానిక నివాసములు కార్యకర్తల మధ్య కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని లకు జామెంట్రీ బాక్స్ మరియు పరీక్ష ప్యాడ్ బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, కురుగోడ్, కాశీ విశ్వనాథ్, శేఖర్, రంగస్వామి, మంజు, రహిమాన్, రాజబాబు, సిద్దు, కోడిగుడ్ల రామాంజి, డెంగీ రఘురాం, చిరంజీవి, బుగ్గి నాగప్ప, పింజారి నబి బీజేపీ రామచంద్ర, ఉమేష్ గౌడ్, జనసేన నాయకులు భాషా, సులేకేరి, హనుమంత రెడ్డి, శివరామరెడ్డి, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్

# పుట్టినరోజు వేడుకలు



**బ్రహ్మంగారిమఠం** శుక్రవారం మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బ్రహ్మంగారిమఠం మండల తెదేపా అధ్యక్షుడు చెన్ను పల్లె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి, ముడుమాల సర్పంచ్ వేమిరెడ్డి మునిరెడ్డి, నాయకులు పూజా శివ, జయ రామ నాయుడు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలపై

# కూటమి ప్రభుత్వం నిర్బంధం ఆపాలి

### రైతు ఉద్యమ నాయకుడు అప్పలరాజు పై పీడి యాక్ట్ ను రద్దు చేయాలి.

**బ్రహ్మంగారిమఠం** ప్రజా సమస్యలు పై పోరాడుతున్న నాయకులపై కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్బంధం మోపుతున్నదని, బలవంతపు భూసేకరణ ఆపాలని పోరాడుతున్న అనకాపల్లి రైతు సంఘనీ జిల్లా కార్యదర్శి అప్పలరాజు పై పిడి యాక్ట్ పెట్టి జైలులో నిర్బంధించడం దుర్మార్గకరమని, బ్రహ్మంగారిమఠం మండలంలోని సుందరయ్య భవనంలో పోస్టల్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ.... రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి యం అప్పలరాజుపై అక్రమంగా బనాయించిన పిడి చట్టం కేసును వెంటనే ఉపసంహరించి విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై కృషి చేస్తున్న ఆయన పై తప్పుడు కేసులు బనాయించి చట్టవిరుద్దంగా నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజల ప్రయోజనాలు మరియు భూములు కోల్పోతున్న పేదలు మరియు అసైన్డ్ భూములు సాగుచేస్తున్న దళిత, గిరిజన బలహీన వర్గాల వారు మరియు వృత్తి, ఉపాధి కోల్పోయే వ్యవసాయ కార్మికులు, మత్స్యకారుల ప్రయోజనాలు కోసం ప్రజాస్వామ్యయుతంగా, శాంతియుత పద్దతుల్లో పోరాడుతున్న ప్రజలను భయబ్రాంతులను చేసేందుకే అప్పలరాజుపై దుర్బుద్ధితో అక్రమ పిడి చట్టం కేసు నమోదు చేశారని స్పష్టం అవుతున్నదన్నారు. ఫార్మా లాబీ కార్పొరేట్లు ను సంతృప్తి పర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చర్యలకు పాల్పడడం గర్హనీయం. కార్పొరేట్ల లాభాల కోసం సముద్ర తీరాన్ని, పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలను ఎండగడుతూ రాజ్యాంగం ప్రకారం వ్యవహరించాలని ప్రజలను చైతన్య పరుస్తూ సమీకరిస్తున్నారే తప్ప ఆయన ఏ రకంగాను ఎవరిపైనా గూండా గిరి చేయలేదని గమనించాలి. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి భూసేకరణకు అడ్డుపడేవారిపై పిడియాక్టు ప్రయోగించమని బహిరంగా ఆదేశించారు. దాని ప్రకారమే అనకాపల్లి జిల్లా కలెక్టర్ కనీసం ఆయనపై ఇప్పటి వరకు ఉన్న కేసుల స్వభావం పరిశీలించకుండా సంతకం పెట్టి ఆర్డర్ జారీ చేయడం అసమంజసం ఇటీవల తెలంగాణాలో చట్టవిరుద్దంగా పిడియాక్టు అనేక మందిపై ప్రయోగించడాన్ని సుప్రీం కోర్టు తప్పుబడుతూ, కొన్ని మార్గదర్శక సూత్రాలను విడుదల చేసిందని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి. ప్రజల కోసం పనిచేస్తున్న అప్పలరాజుపై చట్టవిరుద్దంగా బనాయించిన అక్రమ పిడి చట్టం కేసును ఉపసంహరించి, వెంటనే విడుదల చేయాలని. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రభుత్వ నిర్బంధ చర్యను ఖండిస్తూ, పిడి యాక్టు కేసును తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేసారు. సీపీఎం మండల కమిటి సభ్యులు సన్నబోయిన హరి, ఎర్రంపల్లి అజయ్, నాయకులు ఆంజనేయులు, గురయ్య, భాస్కర్, చిన్నప్ప, అరవింద్, నవీన్, రమేష్ లు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ వీరనారాయణ రెడ్డి

### విద్యార్థినీల గైర్హాజరు పై హెడ్మాస్టర్ కు మందలింపు



**బ్రహ్మంగారిమఠం** మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ గోవిందమాంబ బాలికల పాఠశాలను శుక్రవారం బి.మఠం ఎంపీపీ చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల గైర్హాజరు పై హెడ్ మాస్టర్ తో చర్చించడం జరిగింది. పాఠశాల ప్రారంభం అయ్యి వారం గడచినా కూడా విద్యార్థినులు హాజరు కాకపోవడంపై ఆయన ప్రధానోపాధ్యాయురాలిని మందలించడం జరిగింది. తక్షణమే విద్యార్థిని వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వెంటనే వారి పిల్లలను పాఠశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన హెడ్మాస్టర్ కు సూచించారు. కార్యక్రమంలో మండల ఎంఈఓలు 1,2 పుల్లయ్య, వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ బ్రహ్మయ్య, శీలం నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వరుణ్ హైస్కూల్లో ఘనంగా

# వసంత పంచమి వేడుకలు




**బ్రహ్మంగారిమఠం)** మండల కేంద్రంలోని వరుణ్ హైస్కూల్లో ఇవి రమణారెడ్డి ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో శ్రీ సరస్వతి దేవి అమ్మవారి చిత్రపటం పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి అమ్మవారి శ్లోకాలను చదివారు. ఈ కార్యక్రమానికి వేద పండితులు శ్రీ పవన్ కుమార్ స్వామి పూజలు నిర్వహించి శ్రీ సరస్వతి దేవి అమ్మవారి ఆశీస్సులు విద్యార్థి విద్యార్థులకు ఉండాలని ఆయన దీవించారు. విద్యార్థి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ప్రణయ్ కుమార్ ఉపాధ్యాయులు రామయ్య, నాగార్జున, రామచంద్రా రెడ్డి, ఓబులపతి, రవికాంత్ రెడ్డి, బాల సుబ్బయ్య ఉపాధ్యాయునిలు కళ్యాణి, సౌజన్య, సుభాషిణి, శ్రీవాణి, సునీత, భారతి పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి

# క్రీడలు దోహదపడుతాయి

- మేయర్ డాక్టర్ శిరీష 28 వ తేదీ జరుగు పాలటెక్నిక్ స్పోర్ట్ మీట్
- పోస్టర్ ఆవిష్కరించిన తిరుపతి నగరపాలక సంస్థ మేయర్.



**తిరుపతి** విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని అప్పుడే విద్యార్తి సర్వతోముఖాభివృద్ధి చెందుతారని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. ఈ నెల 28 నుంచి 3 రోజుల పాటు తిరుపతిలో జరగనున్న పాలిటెక్నిక్ రాష్ట స్తాయి స్పోర్ట్ మీట్ పోస్టర్ ను మేయర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన వర్తమాన ప్రపంచంలో ప్రతి విద్యార్థి మానసికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నా శారీరకంగా కూడా అదే స్తాయిలో అభివృద్ధి చెందడం లేదని క్రీడలలో పాల్గొనడం ద్వారా మానసిక అభివృద్ధితో పాటు శారీరక అభివృద్ధి సాధించి విద్యార్తి సర్వతోముఖాభివృద్ధి చెందుతారని తెలిపారు. నిత్యం విద్యనభ్యసించే పేరుతో తీవ్ర ఒత్తిడికి గురయ్యే విద్యార్థులకు క్రీడలు వారిలో మానసిక స్థాయిని పెంచుతాయని అది ఆరోగ్యానికే కాకుండా చదువులలో రాణించడానికి కూడా ఉపయోగ పడుతుంది. అందుకే పెద్దలు తిండి కలిగితే కండ కలుగుతుంది కండ కలిగిన వాడే మనిషి అంటారు. అంటే మనిషి ఆరోగ్యంగా ఉండాలి అంటే శరీర దృఢత్వం కూడా ముఖ్యమైనది. అందుకు క్రీడలు కూడా ఎంతో దోహద పడుతుందని సాంకేతిక విద్యలో బాగా ఒత్తిడికి గురవుతున్న పాలటెక్టిక్ విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ మానసిక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అధికారంలో ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులకు క్రీడలు నిర్వహించిన విషయాన్ని మేయర్ గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి క్రీడలలో పాల్గొనడం ద్వారా నైపుణ్యం కలిగిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించే ఉద్దేశ్యంతోనే నాడు పెద్ద ఎత్తున ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించింది. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగడం చాలా అవసరం అని మేయర్ అభిప్రాయపడ్డారు. తిరుపతిలో జరిగే స్పోర్ట్ మీట్ విజయవంతం కావాలని.. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, కిషోర్ లు పాల్గొన్నారు.



# గుడ్ న్యూస్ చెప్పిన నాగచైతన్య

టాలీవుడ్‌లో గత కొంతకాలంగా రీ–రిలీజ్ సినిమాల హవా కొనసాగుతోంది. ఒకప్పటి కల్ట్ క్లాసిక్ చిత్రాలను, బ్లాక్ బస్టర్ హిట్లను ప్రేక్షకులు మళ్లీ వెండితెరపై చూస్తూ సందడి చేస్తున్నారు. అయితే ఇటీవల రీ–రిలీజ్ అయిన కొన్ని చిత్రాలకు ఆశించిన స్థాయిలో స్పందన లభించకపోయినప్పటికీ, ఈ ట్రెండ్‌కు మాత్రం బ్రేకులు పడటం లేదు. ఈ క్రమంలోనే వచ్చే నెలలో జరుపుకోనున్న 'ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ప్రేక్షకులకు ఒక మధురమైన అనుభూతిని పంచేందుకు మరో సూపర్ హిట్ సినిమా సిద్ధమైంది. అక్కినేని నాగచైతన్య, నేచురల్ బ్యూటీ సాయి పల్లవి జంటగా నటించిన ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ 'లవ్ స్టోరీ'ని ఫిబ్రవరి 14న రీ–రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం 2021లో కరోనా సెకండ్ వేవ్ తర్వాత థియేటర్లకు వచ్చి పూర్వవైభవం తీసుకొచ్చింది. అప్పట్లో తక్కువ టికెట్ ధరలు, లిమిట్ పెట్టినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి, నాగచైతన్య కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమా రీ–రిలీజ్‌పై నాగచైతన్య సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తన సంతోషాన్ని పంచుకున్నారు. 'నా హృదయానికి ఎంతో దగ్గరైన 'లవ్ స్టోరీ' మళ్లీ థియేటర్లలోకి వస్తోంది. దీని కోసం నేను చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను, మీ అందరితో కలిసి మళ్లీ సెలబ్రేట్ చేసుకోవాలనుంది" అని రాసుకొచ్చాడు. వాలెంటైన్స్ డే నాడు విడుదలవుతుండటంతో, యువత ఈ మ్యూజికల్ బ్లాక్ బస్టర్‌ను మరోసారి ఎంజాయ్ చేసేందుకు ఆసక్తిగా ఉన్నారు.

# రెమ్యునరేషన్ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్న శర్వానంద్



టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ ఏడాది తర్వాత 'నారి 'నారి నడుమ మురారి' చిత్రంతో భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నారు. దర్శకుడు రామ్ అబ్బరాజు తెరకెక్కించిన ఈ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. సాక్షి వైద్య, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకోవడంతో, చిత్ర యూనిట్ గ్రాండ్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ వేడుకలో శర్వానంద్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ చిత్రానికి టైటిల్ ఖరారు చేయడమే కాకుండా, ముహూర్తం షాట్‌కు క్లాప్ కొట్టిన నందమూరి బాలకృష్ణకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "నిన్ననే బాలయ్య బాబుతో మాట్లాడాను, 'నా పరువు నిలబెట్టావు' అని ఆయన మెచ్చుకున్నారు. ఇకపై నా ప్రతి సినిమాకు ఆయనే ముహూర్తం పెట్టాలని కోరుకుంటున్నాను" అని శర్వానంద్ ఎమోషనల్ అయ్యారు. సీనియర్ హీరోల ఆశీస్సులు తన విజయానికి ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, నిర్మాత అనిల్ సుంకర పై తనకున్న గౌరవాన్ని చాటుకుంటూ శర్వానంద్ సంచలన ప్రకటన చేశారు. అనిల్ సుంకర మళ్లీ వరుసగా పెద్ద సినిమాలు చేసే వరకు, తన తదుపరి చిత్రానికి ఒక్క రూపాయి కూడా పారితోషికం తీసుకోనని శర్వా ప్రామిస్ చేశారు. ఒక హీరో ప్రొడ్యూసర్ కలిసి ఉంటే ఏమవుతుందో మేము చూపిస్తామని అన్నాడు.

# రీఎంట్రీ ఇచ్చిన హీరో అబ్బాస్.. 'హ్యాపీ రాజ్' టీజర్‌తో హైప్



టైటిల్ అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించి సినీ వర్గాల్లో చర్చల్లో నిలుస్తున్న చిత్రం 'హ్యాపీ రాజ్'. ప్రమోషన్స్ పరంగా వినూత్నంగా వెళ్తున్న చిత్ర యూనిట్ తాజాగా అధికారిక తెలుగు ప్రోమోను రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ చేతుల మీదుగా విడుదల చేయించింది. సినిమా స్టోరీ ఎలా ఉండబోతోందో చెప్పకనే చెప్పేసింది. డిఫరెంట్ స్టైల్ మేకింగ్‌తో విడుదలైన కొద్ది సమయంలోనే సోషల్ మీడియా వేదికలో ఈ వీడియో వైరల్ అయింది. జయవర్ధన్ నిర్మిస్తున్న ఈ చిత్రం.. బియాండ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.1గా రూపొందుతోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని ఫీల్–గుడ్ ఎంటర్‌టైనర్‌గా మారియా ఎలాంచెజియన్ దర్శకత్వం వహిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ టైటిల్ పాత్రలో నటిస్తుండగా.. రిఫ్రెషింగ్ విజువల్స్, లైట్ హ్యూమర్, హాయిగా సాగే టోన్‌తో ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక మంచి సినిమా అనుభూతిని అందించబోతోందనే నమ్మకాన్ని ప్రోమో బలంగా కలిగిస్తోంది. ఇక ఈ సినిమాతో ఒకప్పటి హీరో అబ్బాస్ రీఎంట్రీ ఇవ్వబోతున్నాడు.



# కానిస్టేబుల్ కనకం చాప్టర్ 3 థియేటర్స్‌లో రిలీజ్

వర్ష బొల్లమ్మ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ సిరీస్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించారు. మేఘ లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలు పోషించారు.కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. ఈ సిరీస్ కి వచ్చిన రెండు సీజన్స్ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ బిగ్ అనౌన్స్ మెంట్ చేశారు. కానిస్టేబుల్ కనకం చాప్టర్ 3 కాల్ ఘాట్ సినిమాగా థియేటర్స్ లో రిలీజ్ చేయబోతున్నారు. అలాగే రెండు సీజన్స్ కలిపి థియేటర్స్ లో సినిమాగా రిలీజ్ చేయబోతున్నారు. కాల్ ఘాట్ చాప్టర్ 3 గ్లింప్స్ ని ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు, నిర్మాత అశ్విని దత్ లాంచ్ చేశారు. బిగ్ అనౌన్స్మెంట్ ప్రెస్ మీట్ లో దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నేను అశ్విని దత్ కలిసి ఫస్ట్ ప్రిన్స్ మహేష్ బాబుని పరిచయం చేశాం. దానికి సాయిబాబానే ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా ఉన్నారు. తర్వాత పెళ్లి సందడి గంగోత్రి.. ఎన్నో సక్సెస్ఫుల్ సినిమాలు చేశాం.ఆ విజయాల్లో భాగం సాయిబాబా కి ఈటీవీ కి ఉంది. తన అనుభవాన్ని అంతా కలబోసి కానిస్టేబుల్ కనకం అనే సక్సెస్ఫుల్ ఫిల్మ్ చేశారు. వర్ష చాలా మంచి ఆర్టిస్ట్. తను చాలా బిజీ కాబోతోంది. 30 ఏళ్ల క్రితం శాంతినివాసం సీరియల్ తో ఈటీవీతో మా జర్నీ మొదలైంది. శాంతి నివాసానికి రాజమౌళి డైరెక్టర్. నేను అనుకున్న దాని కంటే అద్భుతంగా తీశాడు. ఈరోజు ఇండియాలోనే అగ్ర దర్శకుడుగా ఉన్నారు. శాంతి నివాసానికి హేమంత్ ఎడిటింగ్ చేశాడు. అప్పటినుంచి మా జర్నీ ఉంది. ఇప్పటి దర్శకుడు చాలా అద్భుతంగా తీస్తున్నారు. ఈ సినిమా డైరెక్టర్ ప్రశాంత్ కూడా చాలా చక్కగా తీశాడు. సాయి కృష్ణ నితిన్ లక్కీ హ్యాండ్స్. వీళ్ళ కాంబినేషన్స్ అన్ని పిక్చర్స్ బాగుంటాయి. వీళ్ళ సక్సెస్ రేట్ చాలా బాగుంది. సురేష్ చక్కని మ్యూజిక్ అందించాడు. ఈవిన్ కథా సుధాలో ఇప్పటివరకు ఒక పది కథలు తీశాను. వాళ్ళ ప్రోత్సాహం చాలా ఉత్సాహాన్ని ఇస్తుంది.

# ప్రేక్షకులకు 'ప్రేమ మధురం' పంచాలి



'ప్రేమ పేరుతో వచ్చిన అనేక సినిమాలు బాక్సాఫీసు వద్ద విజయాన్ని అందుకున్నాయి. ప్రేమ అనేది ఆప్యాయతకు ప్రతిరూపం. ప్రేమలో రూపాలు అనేకం ఉంటాయి. ఏదైనా ప్రేమ మధురంంగానే ఉంటుంది. యువతను ఆకట్టుకునేలా సరికొత్త ప్రేమకథతో తెరకెక్కుతున్న సినిమా 'ప్రేమ మధురం'. లోతైన కథతో తెరకెక్కనున్న ఈ సినిమా త్వరలోనే షూటింగ్ ప్రారంభించి, పూర్తిచేసుకుని బాక్సాఫీసు వద్ద విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. కొత్తగా సినిమాలు తీయడానికి వస్తున్న వారికి మా సపోర్ట్ ఎల్లవేళలా ఉంటుంది. చిన్నా పెద్దా తేడా లేకుండా కథ నచ్చితే ప్రేక్షకులు సినిమాను హిట్ చేస్తున్నారు. ఈ సినిమా కథ విన్నాం. చాలా బాగుంది. ఖచ్చితంగా ఈ సినిమా కూడా హిట్ అవుతుందనే నమ్మకం కల్గింది. మా చాంబర్ తరపున మంచి ప్రోత్సాహాన్ని అందజేస్తాం' అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ట్రెజరర్ ముత్యాల రాందాస్, జాయింట్ సెక్రటరీ మోహన్ వడ్లపట్ల, నిర్మాత జె.వి.మోహన్‌గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్ ప్రివ్యూ థియేటర్‌లో ఈ సినిమా టైటిల్ లోగోను వారు విడుదల చేసి మాట్లాడారు. జెఎల్ 14 రీల్ సినిమా ప్రొడక్షన్, ఎన్‌జిఆర్ సినిమా ప్రొడక్షన్స్ బ్యానర్లపై తెరకెక్కుతున్న ఈ సినిమాలో చంటి, దాక్షాయణి, సంధ్య, సుష్మా జోడీగా నటిస్తున్నారు. పరకోటి బాలాజీ దర్శకత్వంలో షేక్ జలీల్, స్వామిదాస్ నాగరత్నం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ఏలూరు పరిసర ప్రాంతాల్లో ఈ సినిమా షఉటింగ్ ప్రారంభం కానుంది.

# ఆస్కార్ బరి నుంచి 'హోంబౌండ్' ఔట్




భారత్ నుంచి ఆస్కార్ కు వెళ్లిన 'హోంబౌండ్' చిత్రం పోటీ నుంచి ఎలిమినేట్ అయింది. 98వ ఆస్కార్ అవార్డ్స్ 2026లో ఉత్తమ అంతర్జాతీయ చిత్ర విభాగానికి భారత్ తరఫున అధికారిక ఎంట్రీగా వెళ్లిన 'హోమ్‌బౌండ్' చిత్రం చిట్టచివరి దశకు ఎంపిక కాలేదు. నీరజ్ ఘైవాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 2025లో టాప్–15 షార్ట్‌లిస్ట్‌లో చోటు దక్కించుకున్నప్పటికీ.. తుది టాప్–5 జాబితాలో పేరు లేకపోవడంతో ఆస్కార్ బరిలో నుంచి ఔట్ అయింది. ఇషాన్ ఖట్టర్, జాన్వీ కపూర్, విశాల్ జెత్వా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఉత్తర భారతదేశానికి చెందిన ఇద్దరు స్నేహితుల జీవిత కథ ఇది. కులం, మతం, కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా విమర్శకుల ప్రశంశలు దక్కించుకుంది. అయితే ఈ ఏడాది ఆస్కార్ పోటీ తీవ్రంగా ఉండటంతో ఫ్రాన్స్, జర్మనీ, డెన్మార్క్ వంటి దేశాల బలమైన చిత్రాలు ముందుకు వెళ్లాయి. ఆస్కార్ బరి నుంచి ఔట్ అయినప్పటికీ.. ప్రజల కథలను చెప్పడం కొనసాగిస్తామని దర్శకుడు నీరజ్ ఘైవాన్ తెలిపారు. కాగా ఆస్కార్ బరిలోకి వెళ్లిన టాప్ 5 నామినీలు ది సీక్రెట్ ఏజెంట్ (బ్రెజిల్), ఇట్ వాస్ అన్ ఆక్సిడెంట్(ఫ్రాన్స్), సెంటిమెంటల్ వాల్యూ(నార్వే), సిరత్(స్పెయిన్), ది వాయిస్ ఆఫ్ హింద్ రజబ్(టునీషియా) ఆస్కార్ అంతర్జాతీయ చిత్ర విభాగంలో చోటు సంపాదించాయి.

# యూత్ బాగా కనెక్ట్ అవుతారు



'ప్రభుత్వ జూనియర్ కళాశాల' చిత్రంతో హీరోయిన్‌గా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న షగ్నశ్రీ వేణున్ దర్శకురాలిగా మారి రూపొందిస్తున్న సినిమా 'హలో ఇట్స్ మీ'. వరుణ్ సందేశ్ హీరోగా నటిస్తున్నారు. షగ్నశ్రీ హీరోయిన్‌గా నటిస్తోంది. దర్శన్ మదమంచి మరో హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎస్2ఎస్ సినిమాస్, శ్వాస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై వీఎస్‌కే సంజీవ్, వంగపల్లి సందీప్, వంగపల్లి సంకీర్త్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఈవెంట్‌లో లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ సంజీవ్ మాట్లాడుతూ, 'షగ కథ చెప్పిన విధానంలో ఆమె ప్యాషన్ కనిపించింది. వరుణ్ సందేశ్ ఒక బ్రదర్‌లా మాతో ఉంటున్నారు. త్వరలోనే మంచి కంటెంట్‌తో మీ ముందుకు సినిమాని రిలీజ్‌కు తీసుకొస్తాం' అని అన్నారు. 'ఈ సినిమాకు మ్యూజిక్ ప్రాణం. వంశీ కాంత్ ఇచ్చిన ఆరు పాటలు చాలా బాగుంటాయి' అని ప్రొడ్యూసర్ సందీప్ చెప్పారు. హీరోయిన్, డైరెక్టర్ షగ్నశ్రీ వేణున్ మాట్లాడుతూ,' మంచి కథా కథనాలతో సినిమా చేస్తున్నాను. ప్రతి అబ్బాయి, అమ్మాయికి ఈ మూవీ రిలేట్ అవుతుంది. యూత్ అంతా మా చిత్రానికి కనెక్ట్ అవుతారు' అని తెలిపారు. 'వరుస థ్రిల్లర్స్ తరువాత నేను చేస్తున్న క్లీన్ ఫ్యామిలీ మూవీ ఇది. యువతీ యువకులు ఒకరినొకరు అపార్థం చేసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనేది షగ్న బ్యూటీఫుల్‌గా ఈమూవీలో చూపించింది' అని హీరో వరుణ్ సందేశ్ చెప్పారు.

# ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణమే లక్ష్యంగా నూతన సర్పంచులు పని చేయాలి

**కలెక్టర్ రాహుల్ రాజ్**





మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా గ్రామపంచాయతీలను తీర్చిదిద్దే బాధ్యత సర్పంచ్లు దేనని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఆవరణలో సర్పంచులు మొదటి విడత శిక్షణ ముగింపు కార్యక్రమంలో డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, సంబంధిత సర్పంచులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర చాల ముఖ్య మని, గ్రామాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని పంచాయతీ పాలన విధులు,అభివృద్ధి కి సంబందించిన శిక్షణ కార్యక్రమములో అనేక అంశాలపై అవగాహన పెంపొందించామని తద్వారా గ్రామాల అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. సర్పంచ్ లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లో సర్పంచ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాల ను శిక్షణ లో ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పాఠశాల ల నిర్మాణం పనులు, సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామం లో అమలు పరచాలని అన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉందన్నారు. ప్రతీ గ్రామం శుభ్రం గా ఉంచాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తద్యమని తెలిపారు. అనంతరం శిక్షణ నిమిత్తం నూతన సర్పంచులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమం లో డి ఎల్. పి ఓలు సాయిబాబా, మెదక్ సురేష్ బాబు, శివంపేట ఎంపీఓ తిరుపతిరెడ్డి, నర్సాపూర్ ఎంపీఓ మహమ్మద్ మోజం హుస్సేన్ లు, జిల్లా పంచాయతీ ఆఫీస్ సిబ్బంది, ప్రవీణ్ కుమార్ , హరీష్ , లతీఫ్ నూతన సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యప్త సమ్మె ను జయప్రదం చేయండి.

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.**

**సీఐటీయూ ఆధ్వర్యంలో సీపీడీఓ కార్యాలయంలో సమ్మె నోటిస్.**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) లేబర్ కొడులు రద్దు చేసి కార్మిక చట్టాలను అమలు చేయాలనీ సీఐటీయూ, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశవ్యప్త ఫిబ్రవరి 12నా నిర్వహించే సమ్మె ను జయప్రదం చేయాలని సీఐటీయూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సాపూర్ ఎంపీడీఓ కార్యాలయం లో ఆపరేటర్ జగన్ కీ వినతిపత్రం అందచేసి వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకీ వచ్చిన తర్వాత కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవాలంబిస్తూ పూర్తిగా ఆదని, అంబానీ లకే ఊడిగం చేస్తున్నారని మండిపడరు. వామపక్ష పార్టీలు మద్దతుతో తెచ్చిన ఉపాధి హామీ పథకం పేరు మర్చి పథకాని పూర్తిగా ఎత్తివేయాలనే కుట్ర చేస్తున్నారని అన్నారు. నూతన విద్యుత్, విత్తన సవరణ బిల్లు ఆపాలని కోరారు. ఫిబ్రవరి 12 నా జరగబోయే దేశవ్యప్త సమ్మెలో కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో చెంద్రయ్య, నర్సింలు, రమేష్, భిక్షపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు మన బాధ్యత

**సామాన్యుడిని సైతం దేశ ప్రధాని చేసే దే ఓటు**




ధర్పల్లి(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలకేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ధర్పల్లి ఎమ్మార్వో శాంత తన రెవెన్యూ సిబ్బందితో సహా స్కూల్ పిల్లలచే ఎమ్మార్వో కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు దాని విలువలు తెలియజేసి ప్రతి ఒక్కరూ తమ ఓటు ను స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గాంధీ చౌక్ లో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శాంత డిప్యూటీ ప్రవీణ్, ఆర్ ఐ రాజేశ్వర్, కంప్యూటర్ ఆపరేటర్ జలంధర్, శాంత, సుజాత, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్స్ & యూత్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నమ్మోజు నాగలక్ష్మి నియామకం



ఉప్పల్ (ప్రశ్న న్యూస్)ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్స్ వింగ్ యూత్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రామంతపూర్ డివిజన్ కి చెందిన నమ్మోజు నాగలక్ష్మి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాసోజు శంకరమ్మ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, మహిళలు రాజకీయంగా ఆర్థికంగా బలపడాలని, రాష్ట్ర మహిళా వింగ్ సేవలను వినియోగించుకుంటామని ఈ సందర్భంగా అన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి.

**ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసిన**

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆటోనగర్ నుండి రాందాస్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతపై యువతకు అవగాహన కలిగించే విధంగా అతివేగం ప్రమాదకరం హెల్మెట్ దారుణ మన ప్రాణాల్ని రక్షిస్తుంది. రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం సురక్షితంగా గమ్యాన్ని చేరదాం అనే అనే నినాదాలతో పురవీధులు మారుమోగాయి. రాందాస్ చౌరస్తా ఏరియాలో రోడ్డు భద్రత నియమాలపై. ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ యువత వేగాన్ని నియంత్రించుకోవాలని మనిషి జీవితం చాలా విలువైందని అందులో ప్రాణం విలువ వెలు. కట్టలేనిది అన్నారు జిల్లాలో రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ ద్విచక్రథ వాహనదారులే ఉన్నారని. వారు నిబంధనలు పాటించకుండా. ప్రయాణం చేయడం వల్ల విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం రవాణా శాఖ ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు సలహాలు ద్వారా ప్రమాదాలు కాస్త తగ్గుముఖం పట్టాయని చెప్పారు. అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణ దగ్గర. ద్విచక్ర వాహనదారులకు ఎమ్మెల్యే హెల్మెట్లు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు కి హెల్మెట్ తప్పనిసరి అని. చెప్పారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగులు తోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ద్విచక్ర వాహన ఉన్న ఉద్యోగులకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నిబంధనలు తీసుకురావడం జరిగింది అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై. ప్రజలు అవగాహన పెంపొందించుకుని. వారి నిండు జీవితాన్ని ప్రమాదాల బారిన పడకుండా రక్షించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్. నగేష్ ,అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్న కుమార్, రవాణా శాఖ అధికారి



వెంకటస్వామి. సంబంధిత పోలీస్, యంత్రాంగం పాల్గొన్నారు.

# కాకతీయ హై స్కూల్లో అక్షరాభ్యాసం...

**వసంత పంచమి సందర్భంగా...**




మంథని ( ప్రశ్న న్యూస్) మంథనిలోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మాఘ మాసంలోని శుద్ధ వసంత పంచమి సందర్భంగా చిన్నపిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యాప్రదాయని చదువుల తల్లి సరస్వతికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము వసంత పంచమి రోజున సరస్వతి పుట్టినరోజు కావడం వల్ల సరస్వతి పిల్లలందరూ అక్షరాభ్యాసం చేయించుకోవడం వల్ల సరస్వతి మాత అనుగ్రహం కలుగుతుందని, పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షిస్తూ వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి. స్రవంతి, పావని, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన మాసోత్సవాశీ



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి నందు గల ది స్కూల్ నందు విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ రహదారి భద్రత పై అలాగే రహదారి నియమ నిబంధనలపై విద్యార్థి దశ నుండే అవగాహన అవసరమని తెలిపారు. రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మీరు మీ తల్లిదండ్రులతోపాటు వాహనాలలో ప్రయాణించేటప్పుడు మోటార్ సైకిల్ పై ప్రయాణించినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే కారులో వెళుతున్నప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. విద్యార్థులు రహదారి పై వెళ్తున్నప్పుడు ఎడమవైపున వెళ్లాలని అలాగే రహదారిపై ఎలాంటి ఆటలు ఆడరాదని అలా ఆడుతున్నప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండకుండా ఎవరు వాహనాలు నడప రాదని అలా నడిపినచో చట్ట ప్రకారం నడిపిన వారు అలాగే వాహన యజమాని బాధ్యులవుతారని తెలిపారు. పాఠశాలకు వచ్చినప్పుడు ఆటోలో ప్రయాణించే విద్యార్థులు పరిమితికి మించి ఆటోలో ప్రయాణించడం ప్రమాదకరమని అలా ఉన్నప్పుడు మీ తల్లిదండ్రులతో మాట్లాడి వేరే ఆటో ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు. రహదారి భద్రతపై నిన్న జరిగిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, రవి మరియు టీచర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగపరచుకోవాలి

**ప్రిన్సిపల్ ఎఫ్ ఏ సి ఉషా**




మంథని( ప్రశ్న న్యూస్) ప్రభుత్వ కళాశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ (ఎఫ్ ఏ సీ)ఉషా అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి కాలంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు నడుస్తున్నాయన్నారు. కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన, కాలానికి అనుగుణంగా విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన, పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు, యోగ, ఎన?స?స్ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి యొక్క సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉదయం సాయంత్రం సమయంలో సైతం స్టడీ అవర్స్ చేపడుతున్నామన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేటుకు వెళ్లే బదులు ప్రభుత్వ కళాశాలలో చదివిస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కళాశాల నుండి గుండోజు శ్రీజ జిల్లాలో మొదటి స్థానం సాధించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉంటేనే ఇలాంటి ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. ఎంతో అనుభవం ఉన్న అధ్యాపకులను వినియోగించుకొని విద్యార్థులు తమ సామర్థ్యాలకు మెరుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుపతి, తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, సబిత, మౌనిక, సురేష్ , దీపారాణి సిబ్బంది అనసూయ, ప్రభాకర్ పాల్గొన్నారు

# ఘనంగా నారా లోకేశ జన్మదినం యాచకులకు వస్త్ర దానం



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యువ గళం పాదయాత్ర స్ఫూర్తిదాత యువ నేత భవిష్యత్ నేత రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి ఆలయం ముందు యాచకులకు వస్త్ర దానం కార్యక్రమాన్ని రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించి యాచకులకు పంచ టవల్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య ఐటీ శాఖ మంత్రిగా ఉండి నారా లోకేష్ నిరంతరం ప్రజల కోసం యువత భవిష్యత్తు కోసం తపన పడుతూ కష్టపడి పెట్టుబడిదారులను ఒప్పించి మెప్పించి లక్షలాది కోట్ల రూపాయలు పెట్టుబడులను తీసుకువచ్చి యువత భవిష్యత్తు కోసం కృషి చేస్తుండడం మన రాష్ట్రానికే గర్వకారణం అన్నారు అటువంటి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా వారికి అన్ని విధాల శ్రీకాళహస్తి ఈశ్వర జ్ఞాన ప్రసూనాంబ ఆశిస్సులు వెంకటేశ్వర స్వామి దీవెనలు ఉండి మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నామని అన్నారు అదేవిధంగా లోకేష్ బాబు ఆనాడు యువ గళం పాదయాత్ర సందర్భంగా రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల్లో ఒక అరాచక ప్రభుత్వంపై ఏ విధంగా పాదయాత్ర నిర్వహించి అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి కష్టాలను తెలుసుకొని ఈరోజు ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్ని పథకాలను అమలు చేస్తుండడంలో ముందు వరుసలో ఉండడం శుభ పరిణామం అదేవిధంగా వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాన్ని ఇచ్చి రాష్ట్ర ప్రజల కోసం మరింత కృషి చేసే విధంగా స్థైర్యాన్ని ధైర్యాన్ని ఈ పుట్టినరోజు ద్వారా వారికి కలగజేయాలని ఆ యొక్క దేవుని కోరుకుంటూ ఉన్నాం అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి తోపాటు రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి రాష్ట్ర గిరిజన సలహా మండల సభ్యులు పార్లమెంట్ ఎస్టీ అధ్యక్షులు సుబ్బయ్య రాష్ట్ర బీసీ పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు తొట్టంబేడు సింగల్ విండో అధ్యక్షులు భాస్కర్ ముదిరాజ్ తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం పార్లమెంటు యువత అధికార ప్రతినిధి రాఘవల యాదవ్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దొరై రాజు రెడ్డి శ్రీకాళహస్తి మండల బీసీ సెల్ అధ్యక్షులు ఎక్స్ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి శ్రీకాళహస్తి మండలం టిడిపి నాయకులు సోమశేఖర్ యాదవ్ తేజ రెడ్డి పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

# ముషీరాబాద్ అక్రమ నిర్మాణాలకు అడ్డానా.?

**టౌన్ ప్లానింగ్ ఏసీపీ నిర్లక్ష్యమా.? లంచాల మౌనమా.?**

**రామ్‌నగర్-పార్శిగుట్ట ప్రాంతంలో అక్రమ సెల్లార్‌పై స్థానికుల ఆగ్రహం**

**మున్సిపల్ ఆదాయానికి గండికోడుతున్న ఏసిపి దేవేందర్**


**ఏపీపీ దేవేందర్ అక్రమాస్తులపై ఎసిపి దృష్టి పెట్టాలి**



ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్) ముషీరాబాద్ నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాల పరంపర ఆగడం లేదు. అక్రమ సెల్లార్లు, అనుమతుల్లేని అంతస్తులు, నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలతో ప్రాంతమంతా గందరగోళంగా మారుతోంది. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన ముషీరాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య మాత్రం పట్టించుకోకపోవడం వెనుక లంచాలే కారణమని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.రామ్‌నగర్ నుంచి పార్శిగుట్ట బ్రహ్మేంద్ర స్వామి గుడి సమీపంలోని పక్కింటి నెంబర్ 1-7-690 వద్ద భారీగా అక్రమ సెల్లార్ నిర్మాణం జరుగుతుందని స్థానికులు పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా భూగర్భంలో సెల్లార్ తవ్వకాలు జరుపుతుండటంతో చుట్టుపక్కల ఇళ్లకు ప్రమాదం పొంచి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఫిర్యాదులు చేసినా ఏసిపి దేవేందర్ స్పందన శూన్యమని అక్రమ నిర్మాణంపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినా, టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి ఎలాంటి చర్యలు కనిపించకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. చర్యలు తీసుకోవలసిన అధికారులు మౌనం వహిస్తున్నారు. కూల్చివేతలు చేయాల్సిన చోట కళ్ళు మూసుకుంటున్నారు. ఇది నిర్లక్ష్యం కాదు, వ్యవస్థాగత అవినీతి అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**జిహెచంసి నిబంధనలకు తూట్లు..**

జిహెచంసి చట్టాల ప్రకారం, జిహెచంసి యాక్ట్




సెక్షన్ 428- అనుమతి లేకుండా భవన నిర్మాణాలు, సెల్లార్ తవ్వడం చేయడం నేరం.
సెక్షన్ 452-అక్రమ నిర్మాణాలపై తక్షణమే నోటీసులు జారీ చేసి పనులు నిలిపివేయాలి.
సెక్షన్ 461-అక్రమంగా నిర్మించిన భాగాలను కూల్చివేసే అధికారం జిహెచంసిక అధికారులకు ఉంది.
బిల్డింగ్ రూల్స్ 2012 ప్రకారం సెల్లార్‌ను కేవలం పార్కింగ్ లేదా సర్వీస్ అవసరాలకే ఉపయోగించాలి. నివాసం, వాణిజ్య ప్రయోజనాలకు వాడకూడదు.
ఈ నిబంధనలన్నింటినీ ఉల్లంఘిస్తూ అక్రమ సెల్లార్ నిర్మాణం కొనసాగుతుండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని ప్రముఖ న్యాయవాది గిరిబాబు అంటున్నారు.

**అక్రమ సెల్లార్, అంతస్తులతో ప్రజా భద్రతకే ముప్పు**



అక్రమ సెల్లార్ల వల్ల భూగర్భ జలప్రవాహం దెబ్బతినడం, పక్కనున్న ఇళ్లకు పగుళ్లు రావడం, వర్షాకాలంలో కుంగిపోవడం వంటి పెను ప్రమాదాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయిన టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం వెనుక "సెట్టిల్మెంట్ల" గుట్టు ఉందని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారుల నిర్లక్ష్యం తోనే అవినీతి**

జిహెచంసి కమిషనర్, జోనల్ కమిషనర్లు నిర్లక్ష్యంతోనే జిహెచంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల వెలుస్తున్నయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అక్రమ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, టౌన్ ప్లానింగ్ ఏసీపీ దేవేందర్ పాత్రపై విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లంచాలతో అక్రమాలను కాపాడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ముషీరాబాద్ మొత్తం అక్రమ నిర్మాణాల అడ్డాగా మారుతుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.



ప్రజల భద్రతకన్నా అధికారులు లంచాలకే పెద్దపీట వేస్తున్నారని, ముషీరాబాద్ సర్కిల్ అవినీతి అక్రమాలపై
జిహెచంసి ఉన్నతాధికారులు, విజిలెన్స్ విభాగం ఎప్పుడు స్పందిస్తుందో చూడాలి.

**ఫోన్ ఎత్తని ఏసీపి దేవేందర్, ఏసీబీ దాడులు ఎప్పుడు.?**

ముషీరాబాద్ సర్కిల్ ఏసీపి దేవేందర్ విధుల పట్ల బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తారని అవినీతి అక్రమాలకు పెద్దపీట వేయడంతో ఆయన దాదాపు వందల కోట్లలో అక్రమస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నెల రిటైర్మెంట్ ఉండడంతో అధికారిపై ఇంకా ఏసీబీ దాడులు జరగకపోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ భారీ అవినీతి తిమింగలాన్ని ఏసీబీ అధికారులు వదిలేస్తున్నారని దానితో ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతుందన్న ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి అధికారులను ఏసీబీ అధికారులు కట్టడి చేస్తే మరి కొంతమంది అధికారులు ఉద్యోగాలు సక్రమంగా నీతి బద్దంగా చేస్తారని సమస్య కోసం ప్రజలు, వివరణ కోసం రిపోర్టర్లు ఎన్ని ఫోన్లు చేసినా ఏసిపి దేవేందర్ ఎత్తకపోవడం చూస్తుంటే ఆయన ఎంత నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారో ఉన్నత అధికారులకె తెలియాలి. ఏది ఏమైనా అవినీతిలో ఆయనకు ఆయనే సాటి అన్న ఆరోపణలు ఉన్నా కూడా ఏసీబీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమే.

# జిహెచ్ఎంసి ఖజానాకు గండి కొడుతున్న కూకట్ పల్లి జోనల్ ఇంజనీరింగ్ అధికారులు

- అభివృద్ధి టెండర్లల్లో అవకతవకలకు పాల్పడుతున్న కూకట్ పల్లి ఇంజనీరింగ్ అధికారులు
- తప్పుడు ఎస్టిమేషన్ చేస్తూ కాంట్రాక్టర్ల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు
- ఎస్టిమేషన్ అవకతవకలకు అధికారులకు డబ్బులు ఇస్తే ఒక లెక్క ఇవ్వకుంటే మరో లెక్క
- జిహెచ్ఎంసి ఖజానాను దోసుకుంటున్న ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోని ఉన్నతాధికారులు
- ఎస్టిమేషన్ అవకతవకలపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయాలి సంగిశెట్టి రవీందర్ సాగర్

**కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్)** కూకట్ పల్లి జోన్ కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో మూడు సిసి రోడ్స్ టెండర్ అధికారులకు అనుకూలంగా ఎస్టిమేషన్ చేస్తున్నారని కాంట్రాక్టర్ సంగిశెట్టి రవీందర్ సాగర్ ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ మూడు టెండర్లు కాంట్రాక్టర్ సంగిశెట్టి రవీందర్ సాగర్ వేయడం జరిగిందని, మూడు పనులు అతనికే టెండర్ రావడం జరిగిందని, 27 అక్టోబర్ 2025 నాడు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాపమ్మతో, ఏఈ తో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మి గణేష్ తో వర్కు విజిట్ చేయడం జరిగిందన్నారు. అక్కడ సీసీ రోడ్డు మనుషులతో తీయుటకు, బీటీ రోడ్డు మనుషులతో తీయుటకు ఎస్టిమేషన్ పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. కార్టింగ్ 10 కిలోమీటర్లు లీడ్ పెట్టడం జరిగింది. ఈఈ, డిఈని మరి సీసీ రోడ్డు మనుషులతో పగలగొట్టడం కుదరదు వీటి రోడ్డు మనుషులతో పగలగొట్టడం కుదరదు మన జిహెచ్ఎంసి ల్యాండ్ గాని మరో ఒక్క ల్యాండ్ గాని 10 కిలోమీటర్ల లోపు లేదు.

కనుక 25 కిలోమీటర్ల లీడు, కంప్రెషలతో బీటీ కానీ సిసి రోడ్డు కానీ పగలగొట్టుటకు వర్క్ స్లిప్పు చేయండి మేము వర్కు చేయగలుగుతామని అడగడం జరిగిందన్నారు. వాళ్లు కరెక్టే మీరు వర్క్ ఆర్డర్ తీసుకుని రండి మేము వర్కు స్లిప్పు చేసి పంపిస్తాము అని చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. మాటలు విని నేను వర్క్ ఆర్డర్ 14 నవంబర్ 2025 నాడు చేసుకుని వాళ్లను కలవడం జరిగిందని, వాళ్లు మీరు పని చేయండి అని నమ్మబలికారు సరే అని ఒక పని స్టార్ట్ చేశాను బీటీ కటింగ్ సిసి కటింగ్ మట్టి పని కటింగ్ ఈ మూడు పనులు కార్టింగ్ డంపింగ్, వెట్ మిక్స్ స్టాకింగ్ స్ప్రెడింగ్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆ తర్వాత అసలు కథ స్టార్ట్ అయింది మీరు ఎవరికీ డబ్బులు ఇవ్వరు అంట అధికారుల మాట విననందుకు మేమెందుకు వర్క్ స్లిప్ చేయాలి అని చేసిన పని రికార్డింగ్ చేయకుండా వర్క్ స్లిప్పు పంపించకుండా ఉన్న రెండు పనులు మార్కౌట్ ఇవ్వకుండా మాకు ట్రాన్స్ఫర్స్ ఉన్నాయి మీరు డబ్బులు ఇస్తేనే మీకు వర్క్ రికార్డింగ్ అవుతుంది కొత్త సైట్లు ఇవ్వడానికి వీలవుతుంది అని ఈఈ లక్ష్మీ గణేష్ డిఈ పాపమ్మ చెప్పినారు అదే విషయం సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డికి చెప్పడం జరిగిందని ఆయన నమ్మ పలికారు నేను చేపిస్తాను మీరు పూర్తిగా రోడ్డు వేసి రండి అని చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. ఆ అసలు విషయం అర్థమైంది ప్రాక్టికల్ గా ఉన్నది పెట్టకుండా ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్టుగా ఎస్టీమేంట్ చేసి టెండర్స్ పిలిచి ఈ నలుగురు కుమ్మక్కై కాంట్రాక్టర్లతో డబ్బులు దోచుకునేందుకే ఈ టెండర్ల అవకతవకలు చేయడం జరుగుతుందని, కాంట్రాక్టర్ డబ్బులు ఇచ్చినట్లయితే ఆరు ఇంచులను 12 ఇంచులు రాయడం 12 ను 18 ఇంచులు రాయడం ఈ విధంగా డబ్బులు సంపాదించుటకు డివియేషన్ అప్రూవల్ ఇవ్వడం ఎస్సీ చిన్నారెడ్డి ఇప్పటికే వందల కోట్ల రూపాయలు సంపాదించినట్టుగా పేరు ఉందని, ఈ ఈ లక్ష్మీ గణేష్, డిప్యూటీ పాపమ్మ వీరికి భాగస్వాములుగా ఉండి ఈ విధమైన కార్యక్రమాలకు పాల్పడడం జరుగుతుందని, జిహెచ?ంసి ఖజానాకు గండి కొట్టడం జరుగుతుందని, ఈ యొక్క పనులను నమ్మి అగ్రిమెంట్ కు 20 లక్షలు ఆర?ంసికి కోటి రూపాయలు డబ్ల్యూ బి ఏం మిక్స్ 20 లక్షలు కొంత పని చేసినందుకు పది లక్షలు కోటి యాభై లక్షలు పెట్టి వీళ్ళ ద్వారా నేను మోసపోవడం జరిగిందని, వీళ్ళ కమిషన్ల గురించి కాంట్రాక్టర్ల రక్తం తాగుతున్నారు కనుక ఇలాంటి ఇంజనీర్ల మీద విజిలెన్స్ ఎంక్వయిరీ చేసి ప్రాక్టికల్గా సైట్లో చూసి తగు చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ఉన్నతాధికారుల కోరారు. అక్కడ వేస్తున్నటువంటి రోడ్లను గతంలో ఏ విధంగా ఉన్నవి వీళ్ల ఏ విధంగా ఎస్టిమేట్ పెట్టారు ఆ విధమైన పరిశీలన విజిలెన్స్ అధికారులు చేసి తప్పులు చేసిన అధికారులపై విజిలెన్స్ అధికారులు ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని నాకు తగిన న్యాయం చేయగలరని ఉన్నతాధికారులను కోరారు. ఈ లక్ష్మీ గణేష్ వివరణ కోరగా మేము ట్రాన్స్ఫర్ అయ్యాము మూడు ట్రిప్పులు మాత్రం సైట్లో వేయడం జరిగిందని అది అక్కడ ఉన్న అధికారులు రికార్డింగ్ చేసి సెక్షన్ లో ఇవ్వమని చెప్పమని ఆయన తెలిపారు.









# కేసీఆర్ ఫ్యామిలీని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్ కు లేనేలేదు

- చేతులు ముడుచుకుని కూర్చున్న అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్
- ముడుపులు దండుకునేందుకు విచారణ పేరుతో సాగదీతలు
- ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి ఆధారాలన్నీ ఉన్నాయి
- పోలీసులే విచారణ సందర్భంగా నాకు ఆధారాలు, సాక్షాలు చూపారు
- అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- మంది కొంపలు ముంచిన కేటీఆర్ వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడటమా?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫోన్ ట్యాపింగ్ తోపాటు అనేక అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడినప్పటికీ కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేనేలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పౌరుషం లేదని, చేతులు ముడుచుకుని కూర్చున్న అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఢిల్లీకి ముడుపులు కోసమే ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో సాగదీస్తున్నారని అన్నారు. విచారణ పేరుతో హడావుడి చేసినప్పుడల్లా ఫాంహౌజ్ నుండి ఏఐసీసీకి ముడుపులు వెళుతున్నాయని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి అన్ని ఆధారాలు, సాక్షాలు పోలీసుల వద్ద ఉన్నాయని, తనను విచారణకు పిలిచిన సమయంలో ఆ ఆధారాలను, సాక్షాలను సైతం చూపించారని తెలిపారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు తేలిందన్నారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈరోజు కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ పై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతోపాటు కేటీఆర్ అరాచకాలను వివరిస్తూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఏమన్నారంటే...ఫోన్ ట్యాపింగ్ పై సిట్ విచారణ టీవీ సీరియల్ ను మించి ఆది అంతం లేకుండా కొనసాగుతూనే ఉంది. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోతున్నారు. సిట్ అధికారులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదు. ప్రభుత్వంలో కొందరు పెద్దలు ఆదేశాలకు అనుగుణంగానే విచారణ చేస్తున్నారు. నిజానికి సిట్ అధికారులు సమర్థులు, నిజాయితీపరులు. కానీ వాళ్లపై ప్రభుత్వం జులుం ప్రదర్శిస్తోంది. ఆ పెద్దలు ఎవరిని పిలవమని అడిగితే వాళ్లనే పిలిచి విచారణ చేస్తున్నారు.నేనడుగుతున్నా.. కేటీఆర్ ను ఎందుకు విచారణకు పిలిచారు? ఆయన ఫోన్ ట్యాపింగ్ చేయించినందుకు పిలిచారా? లేక ఆయన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని చెప్పడానికి పిలిచారా?సిరిసిల్ల కేంద్రంగా వార్ రూంను ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ చేశారని నేను చాలా సార్లు చెప్పిన. యువరాజు కేటీఆర్ ఆడిందే ఆటగా ఫోన్ ట్యాపింగ్ చేయించి పాలనను కొనసాగించారు. బ్రిటీష్ పాలన తరహాలో పాలన చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్ల లావాదేవీలు జరిగాయి. రియల్ ఎస్టేట్ బిల్డర్లు, వ్యాపారులను, సినీ నటులను బెదిరించి కోట్లు దండుకున్నారు. బెదిరించి బీఆర్ఎస్ పార్టీకి ఎలక్ట్రోరల్ బాండ్స్ కొనుగోలు చేయించారు. నా ఫోన్లను, ప్రస్తుత సీఎం, మంత్రుల ఫోన్లతోపాటు జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. కేసీఆర్ కుటుంబమే ఇదంతా చేసింది. అసలు కారకులైన వాళ్లను సాక్షిగా పిలిచి విచారణ పేరుతో వాంగ్మూలం నమోదు చేయడమేంటి?రెండేళ్ల విచారణలో సిట్ సాధించిందేమిటి? ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్ట్ చేశారా? ఎన్ని ఆస్తులు జప్తు చేశారు? ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు?... స్వయంగా కేసీఆర్ కూతురే తన ఫోన్ ట్యాప్ చేశారని చెప్పారు. మాజీమంత్రి హరీష్ రావు ఆ టైంలో ఏడాదిపాటు ఫోన్ కూడా వాడలేదు. ఇన్ని సాక్షాలు, ఆధారాలున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? కేసీఆర్ పాలనలో సామాన్యులు మొదలు భిక్షాటన చేసే వ్యక్తులు కూడా ఫోన్ ఉన్నా వాట్సప్ కాల్ లో తప్ప నార్మల్ కాల్ మాట్లాడలేని పరిస్థితి తీసుకొచ్చారు. ఇంత దారుణానికి దొంగలను పిలిచి 'మీ ఫోన్ ట్యాప్ చేశారా?'అని విచారణకు పిలవడం ఏంది?అసలు కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో టైం పాస్ విచారణ చేస్తున్నారు. సిట్ అధికారులు మంచి అధికారులు. వాళ్లకు స్వేచ్ఛనిచ్చి విచారణ జరిగేలా చూడాలి. అట్లా కాకుండా ప్రభుత్వ వ్యవహారశైలికి విసిగిపోయి సిట్ నుండి తప్పుకునే ప్రమాదముంది. నన్ను సిట్ విచారణకు పిలిచి 6 నెలలైంది. మావోయిస్టు జాబితాలో నా నెంబర్ ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని పోలీసులే చెప్పారు. ఆధారాలు కూడా నాకు చూపించారు. అంతెందుకు సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయనే చెప్పారు కదా? సీఎం స్థాయి వ్యక్తి ఆధారాల్లేకుండా మాట్లాడరు కదా? అయినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు? ఇదంతా డ్రామా. విచారణకు పిలిచినప్పుడల్లా ఏఐసీసీకి ఎక్కువ ముడుపులు అందుతున్నాయోమో. ఏఐసీసీకి, ఫాంహౌజ్ కు మధ్య పూర్తి డీల్ కుదరకపోవడంతోనే విచారణ పేరుతో డ్రామాలాడుతున్నారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తే చర్యలు తీసుకోకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంది? వాళ్లు ఎవరికి చెప్పుకోవాలి?ఇకనైనా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే అరెస్టుల పర్వం కొనసాగించండి. తప్పు చేసిన రాజకీయ నాయకులను, అధికారులను అరెస్ట్ చేయండి. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడతది. లోపాయికారీ ఒప్పందాలతో డ్రామాలు చేస్తే నమ్మేంతటి పిచ్చోళ్లు ఎవరూ లేరు. మళ్లీ చెబుతున్నా...కేసీఆర్ కుటుంబ అవినీతి, అరాచకాలపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. ఇయాళ కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ దొంగ. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ చేయించింది కేటీఆరే. ఆ దొంగే నీతులు చెబితే నమ్మే పరిస్థితుల్లో నేను లేను. మంది కొంపలు ముంచి వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడతారా? కేటీఆర్ చేసిన అరాచకాలు ఇంకా మా కళ్ల ముందు కన్పిస్తున్నాయి. ఈ సర్కార్ కు చేతగాదు. బీజేపీని ఆశీర్వదించి అధికారం అప్పగిస్తే కేసీఆర్ కుటుంబానికి చుక్కలు చూపేవాళ్లం. దారుణాలు, అక్రుత్యాలు చేసే వాళ్లకు సొసైటీలో ఏ విధమైన గుణపాఠం చెప్పేవాళ్లమో చూపేవాళ్లం. ఈ ముఖ్యమంత్రికి దమ్ము లేదు. చేతగాదు, కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే ఆలోచనే లేదు. కాంప్రమైజ్ పొలిటిక్స్ మాత్రమే చేస్తున్నరు. అసలు రేవంత్ రెడ్డికి పౌరుషమే లేదు. డ్రోన్ ఎగరేశారని అరెస్ట్ చేసి బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా చేసినా... వాళ్లపై చర్యలు తీసుకోవడం లేదంటే.. ఆయనకు చేతగావడం లేదు. మా రక్తం మరుగుతోంది. మా కార్యకర్తలపై అడుగడుగునా లాఠీఛార్జ్ చేసి కేసులు వేధించిన ద్రుశ్యాలు మా కళ్లముందు కన్పిస్తున్నాయి. మేం అధికారంలోకి వచ్చి ఉంటే ఒక్కో లాఠీ దెబ్బకు ఒక్కో గుణపాఠం చెప్పేవాళ్లం.ఫోన్ ట్యాపింగ్ చేసి దేశ భద్రత కోసమేనని చెప్పడానికి సిగ్గు లేదా? మావోయిస్టు జాబితాలో రేవంత్ రెడ్డితోపాటు నా పేరు, జడ్జీల పేర్లు పెట్టారు. మీ అక్రమ దందా కోసం సినిమా నటులను, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేర్లు పెడతారా? దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే ఫోన్ ట్యాపింగ్ పేరుతో జడ్జీల పోన్లను కూడా ట్యాప్ చేసి ఇంకా సిగ్గు లేకుండా దేశ భద్రత అని తప్పించుకోవాలని చూస్తున్నారా? కేటీఆర్ ఇచ్చిన స్టేట్ మెంట్ ను వాంగ్మూలం గా భావించి పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము రేవంత్ రెడ్డి సర్కార్ కు లేదు. సాక్షాత్తు సీఎంను పట్టుకుని ఎడమ చేతి చెప్పుతో కొట్టాలని ఉందని అంటున్నా కాంగ్రెసోళ్లకు పౌరుషం లేదు. అధికారం ఉంది కదా..అని కోట్లు దండుకోవడంపై ద్రుష్టి పెట్టారు. ఫోన్ ట్యాపింగ్ సహా కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం మాకు చేతగాదని, అసమర్ధులమని, చేవ చచ్చినోళ్లమని కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుని సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాస్తే అప్పుడు కేంద్రం చర్యలు తీసుకునేందుకు సిద్ధం.

# బిఆర్ఎస్ నేతలను ఇబ్బంది పెట్టాలని చూస్తోన్న రేవంత్ ప్రభుత్వం

**- ఫోన్ ట్యాపింగ్ అనేది రాజకీయ ప్రేరేపిత కేసు: హరీష్ రావు**



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ అనేది రాజకీయ ప్రేరేపిత కేసు అని విమర్శించారు. మమ్మల్ని వేధించిన అధికారులు రిటైర్ అయినా వదలబోమన్నారు. మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. మమ్మల్ని ఇబ్బందులు పెట్టిన అధికారులను వదిలేదే లేదని, సప్తసముద్రాల అవతల దాక్కున్నా పట్టుకుని వస్తామని, అధికారులు రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కాకుండా చట్టబద్ధంగా వ్యవహరించాలన్నారు. రెండు రోజుల క్రితం ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును సిట్ అధికారులు ప్రశ్నించిన విషయం తెలిసిందే.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588